
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 26, జూన్ 2025 16 పేజీలు



## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి

జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు

2వ పేజీలో..





2వ పేజీలో..

# లక్ష్య సాధనకు కృషి చేయాలి

## నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిడమనూరు ప్రభాతవార్త జూన్ 25**

విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్యసాధన కృషి చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థులతో అన్నారు. బుధవారం మండలం ముకుందాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో వివిధ అంశాలపై ఆమె మాట్లాడారు. విద్యార్థులు చదువుకొని పై స్థాయికి రావాలని విద్యార్థి నుండి ఎంపిక చేసుకోవాలని సాధనకు కృషి చేయాలని అన్నారు. పాఠశాల పరిశుభ్రతను, ఇతర



2వ పేజీలో..

# క్రీడల్లో మంచి ప్రావీణ్యం సంపాదించాలి

## అదనపు ఎస్పీ రమేష్

**నల్గొండ టౌన్ జూన్ 25, ప్రభాతవార్త:**

2025 26 సంవత్సరానికి గాను తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతిలో ప్రవేశానికై మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో నిర్వహిస్తున్న విద్యార్థుల ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 24, 25 న రెండు రోజులపాటు నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ స్టేడియంలో క్రీడాకారుల

# సామర్థ్యాల పెంపుపై.. ఫోకస్



ప్రారంభమైన అభ్యసన సామర్థ్య పరీక్షలు

జులై 15 నాటికి మూల్యాంకన వివరాలు యాప్‌లో నమోదు

ఆగస్టు 31 నాటికి నూరు శాతం విద్యార్థులు సామర్థ్యాలు సాధించేలా కార్యాచరణ

మూడంచెల్లో పరీక్షల నిర్వహణ

2 లో..

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

ఉపాధ్యాయులు విద్యాబోధన చేసేటప్పుడు విద్యార్థులు ఎంత శ్రద్ధగా విన్నప్పటికీ చదవడం, రాయడంలో నైపుణ్యాలు అవసరం. ఎంతోమంది విద్యార్థులు చదవడం, రాయడంలో వెనకబడి పోతున్నారు. కనీస సామర్థ్యాలు లేకపోవడంతో ప్రయోజనం లేకుండా పోతుంది. ముఖ్యంగా 201920 విద్యా సంవత్సరంలో కరోనా వ్యాపించినప్పటి నుంచి విద్యార్థుల్లో చదవడం రాయడం లో సామర్థ్యాలు లోపించాయి. పాఠ్యాంశాలను వినడం లో ఏకాగ్రతను చూపిస్తున్నప్పటికీ చదవడం, రాయడంలో వెనకబడిపోవడంతో గుర్తించిన విద్యాశాఖ అధికారులు సామర్థ్యాల సాధన పై ఫోకస్ పెట్టారు. ఈ విద్యా సంవత్సరం ప్రత్యేక కార్యాచరణను రూపొందించారు. సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టారు. విద్యార్థుల పఠనా సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని విద్యాశాఖ నిర్ణయించింది. చదవడం, రాయడంపై రాత, మౌఖిక పరీక్షలు ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థుల వరకు

# నిధుల దుర్వినియోగంపై డిసిఓ.. కొరడా..!




అక్రమార్కుల గుండెల్లో పరిగెడుతున్న రైళ్లు

సెక్షన్ 51 కింద సమగ్ర విచారణకు ఆదేశాలు

త్వరలో మరిన్ని సొసైటీల్లో విచారణకు ఆదేశాలు

మింగిన నిధులను కక్కించేందుకు రంగం సిద్ధం

**ప్రభాతవార్త – భువనగిరి**

సహకార చట్టం నిబంధనలను తుంగలో తొక్కుతూ నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డ అక్రమార్కులపై జిల్లా సహకార అధికారి(డిసిఓ) కొరడా ఝులిపిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొన్ని ప్రాథమిక సహకార సంఘాల్లో(పిఎసిఎస్) నిధుల దుర్వినియోగం, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రస్తుతం తీవ్ర దర్యాప్తు కొనసాగుతోంది. సహకార చట్టంలోని సెక్షన్ 51 ప్రకారం విచారణలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో అక్రమాలకు పాల్పడ్డారని వచ్చిన ఆరోపణలు జిల్లా సహకార అధికారి కార్యాలయం నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో అక్రమార్కుల గుండెల్లో

2 లో..

# సామర్థ్యాల సాధనపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఒకటి నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరము మూడుసార్లు ప్రత్యేక పరీక్షలు నిర్వహించాలని ఎస్ సి ఈ ఆర్ టి మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి ఈ పరీక్షలకు సంబంధించి ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ పరీక్షలను బేస్ లైన్ టెస్ట్ గా పేర్కొంటున్నారు. విద్యార్థుల సామర్థ్యాల పరిశీలనకు సంబంధించిన మార్గదర్శకాలను ఎస్సీ ఈఆర్టీ ఈనెల 24న జిల్లా విద్యాశాఖ అధికారులకు పంపింది. దీంతో జిల్లా స్థాయిలో విద్యాశాఖ అధికారులు మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీచేసి అమలు చేసేలా చర్యలు చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సంవత్సరంలో మూడుసార్లు పరీక్షలను నిర్వహించి వచ్చిన మార్కులను పరిశీలించేందుకుగాను ఒక ప్రత్యేక యాప్ ను రూపొందించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో ఒకసారి మధ్యలో మరోసారి విద్యా సంవత్సరం ముగింపు సమయంలో మూడవసారి పరీక్షలు నిర్వహిస్తారు. రెగ్యులర్ గా జరిగే పరీక్షలకు భిన్నంగా ఉంటాయని విద్యాశాఖ అధికారులు అంటున్నారు. పరీక్షల్లో విద్యార్థులకు వచ్చిన మార్కులను ప్రధానోపాధ్యాయులు యాప్ లో నమోదు చేయాలి. ఈ మార్కుల ఆధారంగానే విద్యార్థులు ఎక్కడ వెనుకబడి ఉన్నారు తెలుసుకోవచ్చు. వివరాలను పరిశీలించిన అనంతరము ఎస్సీఈఆర్టీ విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకుగాను ప్రణాళికలను రూపొందించనుంది. పరీక్షల విధానమంతా ఎస్సి ఇఆర్టి చూసుకుంటుంది. ప్రశ్నాపత్రాల తయారీ పరిశీలన ఎస్సీ ఈఆర్టీ ఆధ్వర్యంలో జరుగుతుంది. ప్రాథమిక స్థాయిలో అనర్గళంగా చదవడం, రాయడం చదివిన అంశాలను అర్థం చేసుకోవాల్సిన అవసరం విద్యార్థులకు తప్పనిసరి. దీని ఆధారంగానే పరీక్షలు నిర్వహిస్తారు. విద్యార్థులు సరళ పదాలు వత్తులు వాక్యాలు గుణింతాలు పేరాలను చదవాలి. తెలుగు పదాలను చదివేటప్పుడు తడబడకుండా గంట కొట్టిన విధంగా చదివినప్పుడే విద్యార్థుల్లో మంచి సామర్థ్యాలు ఉన్నట్లు గుర్తిస్తారు. లేనిపక్షంలో చదువులో వెనుకబడినట్లుగా గుర్తించడం జరుగుతుంది. గణితంలో ఒకటవ తరగతి రెండవ తరగతి విద్యార్థులు సంఖ్యలను గుర్తించటం కూడికలు తీసివేతలు సమస్యల సాధన చేయడము తప్పనిసరి. అదేవిధంగా మూడు నుంచి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు కూడికలు తీసివేతలు భాగహారము తప్పనిసరిగా చేయాలి. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు పాఠ్యాంశాలలో కనీస ప్రశ్నలు వస్తాయి. అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు వెంటనే సమాధానము చెప్పాలి. సమాధానాలు చెప్పిన దాన్ని బట్టి సామర్థ్యాలను గుర్తిస్తారు. 9వ తరగతి పదవ తరగతి విద్యార్థులకు కొన్ని ప్రశ్నలు కష్టంగానే ఇస్తారు. వాటికి సరియైన సమాధానాలను వెంటనే చెప్తే మెరుగైన సామర్థ్యాలు ఉన్నట్లుగా పేర్కొంటారు. ఇది ఇలా ఉండగా ఎస్సీ ఈఆర్టి ఆదేశాల మేరకు విద్యార్థుల ప్రగతిని పరిశీలించేందుకు గాను మూడంచల్లో ప్రగతి పరిశీలన బుధవారం ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ఐపి, బేస్ లైన్ పరీక్షలు మూడు అంచలుగా నిర్వహించడం ప్రారంభించారు. ఈనెల 30 వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి మార్గదర్శకాలు జారీచేసింది. కృష్ణ పత్రాలను తరగతుల వారీగా ఆయా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాలకు పంపారు. పరీక్షల నిర్వహణ అనంతరం మూల్యాంకనం చేసి మార్కుల వివరాలను జూలై 15 నాటికి తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ లో అప్లోడ్ చేయాలి. విద్యా సంవత్సరం ప్రారంభంలో బేస్ లైన్ పరీక్షను తెలుగు, ఇంగ్లీషు, గణితము సబ్జెక్టులలోని అంశాలపై నిర్వహిస్తారు. ఫలితాల ఆధారంగా విద్యార్థులను ఏ, బి, సి కేటగిరీలుగా విభజిస్తారు. వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రస్తుతము తొలి మెట్టు కార్యక్రమము జరుగుతున్న సంగతి తెలిసిందే.

ఒకటి నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక బోధన ప్రణాళికలు ఉంటాయి. ఆరు నుంచి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం(లిప్) నిర్వహిస్తున్నారు. నవంబర్ 25 నుంచి 30 వరకు రెండో(మిడ్ లైన్), విద్యా సంవత్సరం ముగింపున 5 నుంచి 7 వరకు చివరి (ఎండ్ లైన్) పరీక్షలు నిర్వహిస్తారు. 45 రోజుల ప్రత్యేక కార్యాచరణ ద్వారా కనీస సామర్థ్యాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు అంటున్నారు. ఆగస్టు 31 నాటికి విద్యార్థులందరికీ 100!! కనీస సామర్థ్యాలు సాధించేలా ఫోకస్ పెట్టినట్లు తెలిపారు. బేస్ లైన్ పరీక్షల ఆధారంగానే కనీస సామర్థ్యాలు లేని విద్యార్థులను గుర్తించి సామర్థ్యాల పెంపుకు కృషి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో 950 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి.

నల్లగొండ జిల్లాలో 1494 పాఠశాలలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 715 పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపుకు అధికారులు చర్యలు చేపట్టారు. ప్రతి సంవత్సరం విద్యా విధానంలో వినూత్న సంస్కరణలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల సంఖ్య పెంచేందుకు నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్య పరీక్షలు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా బుధవారము ప్రారంభించారు. ఈనెల 30 వరకు పరీక్షలు నిర్వహించి ఆ తర్వాత మూల్యాంకనము చేసి వివరాలను జూలై 15 వరకు యాప్ లో నమోదు చేయనున్నారు.

# నిధుల దుర్వినియోగంపై డిసిఓ కొరడా

(మొదటి పేజీ తరువాయి..)

రైళ్లు పరిగెడుతున్నాయి. సహకార చట్టంలోని లోసుగులును అడ్డంగా చేసుకుని చెయ్యని పనులు చేసినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి నిధులను మింగిన అక్రమార్కులు ఎంతటి స్థాయిలో ఉన్నా ఉపేక్షించకుండా మింగిన నిధులను తక్కించాల్సిం దేనని సాక్షాత్తు ఆ శాఖ ఉన్నతాధికారులే స్పష్ట మైన ఆదేశాలు జారీ చేస్తుండటంతో ఎక్కడ తమ మెడకు అక్రమాల ఉచ్చులు బిగిస్తాయేమోనని తీవ్ర గందరగోళానికి గురౌతున్నారు. సెక్షన్ 51 కింద సహకార సంఘంలో నిధుల దుర్వినియోగం జరిగిందని వచ్చిన ఆరోపణలపై విచారణకు ప్రత్యేక ఉత్తర్వులు జారీ కావడంతో ఎక్కడ తమ అక్రమాల భాగోతం దొరికిపోతామని తీవ్ర భయాందోలన నడుమ విచారణ జరగకుండా అడ్డుకునేందుకు కొన్ని సహకార సంఘాల్లో అక్రమాలకు పాల్పడిన నిర్వాహకులు సంబంధిత అధికారులపై తమ పలుకుబడిని ఉపయోగించి అడ్డుకుంటున్నార్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో సహకార సంఘాల నిబంధనలను తుంగలో తొక్కి అందిన కాడికి నిధులను కరగదీస్తున్నారన్న ఆరోపణలతో కూడిన ఫిర్యాదులను ఆ శాఖ ఉన్నతాధికారులకు చేసిన సంఘటనలు సైతం లేకపోలేదు. ఈ విషయంపై ఇటీవల పరిశోధనాత్మకమైన వరుస వార్త కథనాలతో వార్త దినపత్రిక అనేక అవకతవకలను వెలుగులోకి తెచ్చింది. ఈ సంఘటన వ్యవహారంపై లోతైన విచారణ జరిపించే పనిలో జిల్లా డిఈఓ తనదైన శైలిలో అక్రమాలకు దారి తీసిన సంఘటనలపై కూపీ లాగినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికే యాదాద్రి భువనగిరి జిల్లాలో వలిగొండ ప్రాథమిక సహకార సంఘంలో వచ్చిన నిధుల దుర్వినియోగ ఆరోపణలపై సెక్షన్ 51 కింద విచారణ జరపాలంటూ జిల్లా డిసిఓ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంఘటనగా మరువ కముందే జిల్లాలో గుండాల సొసైటీలో నిధుల దుర్వినియోగంపై ఆరోపణలు వచ్చిన ఫిర్యాదుల మేరకు నిగ్గు తేల్చేందుకు సెక్షన్ 51 కింద ఉత్త ర్వులు జారీ చేశారు. సహకార సంఘాల్లో సహకార చట్టం నిబంధనలను తుంగలో తొక్కుతూ తప్పుడు రికార్డులు, బిల్లులు, ఓచర్ల సృష్టించిన అక్రమార్కుల భరతం పట్టేందుకు జిల్లా సహకార సంఘం అధికారులు నేరుగా రంగంలోకి దిగుతుండటంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

### నిబంధనలు గాలికే..

రాష్ట్ర సహకార చట్టం 1964 సెక్షన్ 21(ఏ)(డి) రూల్ 24(1)(సి)ను అనుసరించి సహకార సంఘంలోని కార్యవర్గ సభ్యులు సంఘం ద్వారా నిర్వహించు లావాదేవీలల్లో ప్రత్యక్షంగా ఎలాంటి ఒప్పందం చేసుకోవద్దని నిబంధనలో స్పష్టంగా పేర్కొన్నా యాదాద్రి భువనగిరి జిల్లాలో మాత్రం వాటిని కొంత మంది విస్మరించి కాంట్రాక్టులు పనులను తమ పేరుమీదనే ఒప్పందం కుదుర్చుకుంటున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ప్రధానంగా కొన్ని సొసైటీల్లో మాత్రం గోదాముల, పెట్రోల్ బంకుల నిర్మాణాలు, ఇతర అబివృద్ధి పనులను సైతం దర్జాగా తమ పేరు మీదనే పాలకవర్గాల సమావేశాల్లో తీర్మాణాలు చేసుకుని నిధులను సంబంధించిన చెక్కులను సైతం తమ పేరు మీదనే రాసుకుని డ్రా చేసుకున్న సంఘటనలు సైతం లేకపోలేదు.

### కరగదీసిన కమీషన్ నిధులపైనే ప్రత్యేక దృష్టి..

గత కొన్ని సం.రాలుగా సహకార సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించినందుకు ప్రభుత్వం క్వింటాలు ధాన్యాన్ని తూకం వేసి బిల్లులకు ఎగుమతులు చేసినందుకు రూ.32.50 పైసల చొప్పున ప్రతి సీజన్లో సొసైటీ ఖాతాల్లో జమ అవుతుంది. ఇక్కడే అసలు సమస్య ఎదురౌతుంది. రూ.లక్షలు ప్రతి సీజన్లో సహకార సంఘాల్లో కమీషన్ రూపకంగా వచ్చి చేరుతుండటంతో వాటిని కరగదీ సేందుకు కొన్ని సహకార సంఘాల నిర్వాహకులు దొడ్డిదారిన నిబంధనలను వెతుకుతున్నారన్న ఆరో పణలు లేకపోలేదు. నిబంధనలకు విరుద్దంగా నిధులను కరగదీసి రూ.లక్షలను దారి మల్లిం చారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపిం చేందుకు నేరుగా ఈసిఓ రంగంలోకి దిగారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2021-22 ఖరీఫ్ సీజన్లో ధాన్యం తూకం వేసినందుకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు రూ.8 కోట్ల,54 లక్షల 6 వేల 634, రబీ సీజన్లో రూ.6 కోట్ల 20 లక్షల60 వేల 649లు, 2022-23 ఖరీఫ్ సీజన్ లో రూ.8 కోట్ల 67 లక్షల52 వేల 928వేలు, రబీ సీజన్లో రూ.11 కోట్ల 76 లక్షల 42 వేల 734లు, 2023-24 రబీ సీజన్లో రూ.71 కోట్ల 59 లక్షల తొమ్మిది వేలు, ఖరీఫ్ సీజన్లో రూ.55 కోట్ల 14 లక్షల 8వేల నిధులు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహించినందుకు గాను ప్రభుత్వం కమీషన్ రూపకంగా సహకార సం ఘాలకు, ఐకెపి కేంద్రాల నిర్వాహకులకు విడుదల చేసింది.

### సెక్షన్ 51 కింద ప్రత్యేక విచారణలు..

సహకార చట్టంలోని సెక్షన్ 51 ప్రకారం, సంఘాల ఆర్థిక లావాదేవీలపై దుర్వినియోగంపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపే అధికారం అధికా రులకు ఉంటుంది. సహకార చట్టంలోని సెక్షన్ 51 లోత్యాలు ఏమిటంటే ఈ సెక్షన్ ప్రకారం, సహకార సంఘంలోపభూయిష్టంగా నిర్వహణ జరుపుతుంటే లేదా చట్టానికి విరుద్ధంగా పనిచేస్తున్నదన్న అర్హత కలిగిన ఆదారాలు లభిస్తే, సంబంధిత జిల్లా సహకార అధికారి కింది చర్యలు తీసుకోవచ్చు. స్వయంగా విచారణ చేపట్టడం, అధికార విచారణాధికారిని నియమించడం, సంఘపు ఖాతాలు, రికార్డులు, సమావేశాలు, ఖర్చులపై పరిశీలన, సభ్యుల వ్యక్తిగత హాజరు ఆదారాలు పరిశీలన, పాలకులు తప్పుదోవ పట్టించారని తేలితే డిస్ క్వాలిపికేషన్, నిధుల రికవరీ, క్రమినల్ చర్యలు తీసుకునే అధికారం డిసీఓలకు ఉంటుంది.

### నిధుల దుర్వినియోగానికి పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తే లేదు : డిసిఓ మురళి రమణ

సహకార చట్టంలోని నిబంధనలను తుంగలో తొక్కి నిధులు దుర్వినియోగానికి పల్పడ్డట్లు విచారణలో వెల్లడయితే బాధ్యులు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించకుండా శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని యాదాద్రి భువనగిరి జిల్లా డిసిఓ మురళీ రమణ తెలిపారు. ప్రస్తుతం యాదాద్రి భునవగిరి జిల్లాలో వలిగొండ సొసైటీలో వచ్చిన నిధుల దుర్వినియోగం ఆరోపణలప ఐవిచారణ జరపడం పూర్తి కావచ్చిందని, ప్రస్తుతం గుండాల సొసైటీ పరిధిలో వచ్చిన అభియోగాలపై విచారణ జరిపించేందుకు సెక్షన్ 51 కింద ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లా పరిధిలో మరికొన్ని సొసైటీలపై ఫిర్యాదులు వచ్చాయని, ఇటీవలనే విచారణ నివేధికలు అందాయని, మరో రెండు, మూడు రోజుల్లో వాటిపై తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.

# విద్యార్థి దశ నుండే లక్ష్యసాధనకు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

వివరాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు ఆమె పాఠశాల నిర్మాణం తో పాటు. గదులు, పరిసరాలు, సౌకర్యాలను, పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ఆమెను గదులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ పీడీ రాజకుమార్, జిల్లా విద్యాధికారి బిక్షపతి, తహసిల్దార్ జె. కృష్ణయ్య ఎంపీడీవో, గుర్రం వెంకటేశం, ఎంఈఓ ఎల్ వెంకన్న, మార్కెట్ చైర్మన్ అంకత్ సత్యం,ఆర్. ఐ సందీప్, ఎంపీ ఓ కేదార్నాథ్, విజయ్ కుమార్ నరసింహ చారి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రావీణ్యం సంపాదించాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఎంపిక కార్యక్రమాన్ని జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 24 న బాలికలకు, 25 న బాలురకు ఎంపికలు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి అదనపు ఎస్పీ రమేష్ హాజరై మాట్లాడుతూ.. జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు ఎంపికై మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ పోటీలలో సుమారు 20 మంది బాలికలు, మండల స్థాయి నుంచి ఎంపికైన 45 మంది విద్యార్థులు హాజరయ్యారు .ఈ కార్యక్రమానికి సాట్స్ అబ్జర్వర్ గా రామకృష్ణ వ్యవహరించగా, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి మహ్మద్ అక్బర్ అలీ, విద్య, తదితర శాఖల సిబ్బంది హాజరయ్యారు.

# ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి

**జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు**

భువనగిరి, జూన్ 25 ప్రభాతవార్త



భూ భారతి రెవిన్యూ సదస్సు లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు మండల తహసీల్దార్ లను ఆదేశించారు. బుధవారం మినీ మీటింగ్ హాల్ మండల తహసీల్దార్ లతో భూ భారతి రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి .చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాల న్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశిలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. సక్సే షన్, పెండింగ్ మ్యూ టేషన్, డేటా కరెక్షన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాల న్నారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరపాలన్నారు. అవసరమైన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, మండల తహసీల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సాగర్ సందర్శించిన ప్రముఖులు

*నాగార్జునసాగర్ ,ప్రభాతవార్త జూన్25::*



అంతర్జాతీయ పర్యాటకేంద్రం నాగార్జునసాగారను బుధవారం పలువురు ప్రముఖులు సందర్శించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి (సంఘటన మంత్రి) చంద్రశేఖర్ తివారి, బి జె పి నల్గొండ అధ్యక్షులు వర్షిత్ రెడ్డి తో కలసి బుద్దవనం సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ద పాదాలవద్ద వందనం సమర్పించిన అనంతరం బుద్ధచరిత వనం,



మహాస్తూపం సందర్శించారు. మహాస్తూపం లోపల ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధవనం ప్రశాంత వావరణంలో నిర్మించడం తనను ఎంతగానో ఆకట్టుకుంది అన్నారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి కుటుంబ సభ్యులతో బుద్ధవనం, నాగార్జునకొండ, నాగార్జునసాగర్ డ్యామ్ ను సందర్శించారు. ఉస్మానియా యూనివర్సిటీకి హిస్టరీ విభాగానికి చెందిన విద్యార్థులు ప్రొఫెసర్ లావణ్య ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ లోని నాగార్జునకొండ, బుద్ధవనాని సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్, నాగార్జునకొండ,బుద్ధవనం చారిత్రక విశేషాలను వివరించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



*హాలియా, ప్రభాతవార్త జూన్ 25*

నల్గొండ జిల్లా హాలియా పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం నల్గొండ జిల్లా కలెక్టర్ చేశారు ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుబాటులో ఉన్న మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విధులకు గైర్హాజర్ ఆయన సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలో ని 159 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని అడిషనల్ కలెక్టర్ అమిత్ నారాయణతో కలిసి పరిశీలించారు. ఇటీవలే ప్రభుత్వ భూమిలో 9 మంది సర్వే బృందం సర్వే నిర్వహించి హద్దులను నిర్ణయించారు. ఆమె వెంట తాసిల్దార్ రఘు మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి ఆర్ ఐ నవీన్ వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

*హాలియా, ప్రభాతవార్త జూన్ 25*



పట్టణంలోని హాలియా పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం సైబర్ మోసాలు పై హాలియా ఎస్ ఐ సాయి ప్రశాంత్ బుధవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా 7వ 9వ తరగతి విద్యార్థులకు మత్తు పదార్థాల వాడకంపై చిత్రలేఖనం పోటీని నిర్వహించారు.ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తు కలలను విద్యాభ్యాసం ద్వారా సాకారం చేసుకోవాలని తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేరుస్తూ పేరు తెచ్చుకోవాలని మత్తు పదార్థాలకు సైబర్ నేరాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును గ్రహపాటుగా నాశనం చేసుకోవద్దని సూచించారు.చదువు పైన దృష్టి పెడుతూ అలవాట్లు ఉన్న మార్చుకొని సుఖమైన జీవితం గడపాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తడకమల్ల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ గోపీనాయర్,పిఈ టి ఎడవల్లి రాంబాబు, కానిస్టేబుల్ హాఫీజ్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ పై చిత్రలేఖన పోటీలు

*పెద్దవూర జూన్ 25 ప్రభాతవార్త*

నల్గొండ ఎస్పీ ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్స్ ప్రోగ్రామ్స్ లో భాగంగా పెద్దవూర జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



నిర్వ హించారు. విద్యార్థులు ఉత్సాహంగా యాంటీ డ్రగ్స్ గురించి చిత్రలేఖనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ వై ప్రసాద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాడడం వల్ల కలిగే అనర్థాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఇ ఓ తరి రాము, ఏఎస్ఐ వెంకట రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు... విద్యార్థులు ఉత్సాహంగా యాంటీ డ్రగ్స్ గురించి చిత్రలేఖనం చేయడం జరిగింది..

## చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

*చిట్యాల, జూన్ 25, ప్రభాతవార్త*




యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని ఏఎస్ఐ వెంకటయ్య అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ పవర్ ఆదేశాల మేరకు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ రహిత సమాజం కోసం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులు యువత చెడు వ్యసములకు బానిసలు కావద్దని తెలుపుతూ వ్యాసరచన, పెయింటింగ్, డ్రామా తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మాదక ద్రవ్య రహిత జిల్లాగా నమోదు చేయడంలో భాగంగా మిషన్ పరివర్తన్ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. జిల్లా ప్రధాన ఉపాధ్యాయులు మాధవి, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆమావాస్య సందర్భంగా అన్నదానం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 25*

బుధవారం అమావాస్య తిథిని పురస్కరించుకొని నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సన్నిధిలో స్వామివారి మహా అన్నప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని మహాఅన్నప్రసాదానికి తమ వంతు సహకారాన్ని అందించారు.కార్యక్రమంలో నార్కట్ పల్లి మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ధర్మపత్ని అండాలు, వారి కుటుంబ సభ్యులు మహా అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించినందుకు గాను ఆలయ నిర్వాహకులు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.




## లారీ ఢీకొని వ్యక్తి మృతి

*నేరేడుచర్ల జూన్ 25 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని హుజూర్ నగర్ రోడ్డులో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట బుధవారం లారీ ఢీక్కొని దామరచర్ల గ్రామానికి చెందిన వెలిదండి శివ (45) మృతి చెందినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ తెలిపారు, ఎస్ ఐ వివరాల ప్రకారంవెలిదండి శివ తన సొంత గ్రామమైన నల్లగొండ జిల్లా దామరచర్ల గ్రామం నుండి అత్తగారి గ్రామమైన గరిడేపల్లి మండలం సర్వారం గ్రామానికి ఏపీ 24ఏసి 4151 నెంబర్ గల మోటార్ సైకిల్ పై వెళుతుండగా మార్గమధ్యలో నేరేడుచర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద హుజూర్ నగర్ వైపు నుండి వస్తున్న లారీ నెంబర్ టి ఎస్29 టీవీ 2585 నెంబర్ గల లారీ ని డ్రైవరు ధరావత్ హేమ కుమార్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ఢీకొనడంతో శివకు కుడికాలకు ఇతర చోట్ల తీవ్ర గాయాలుకగా వెంటనే మిర్యాలగూడ లోని ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ లో తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు, మృతి దెహాన్ని పోస్టుమార్టంకు తరలించి శివ భార్య వెలదండి రాజ్యలక్ష్మి మ్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## చెట్టును ఢీ కొన్న బైక్,యువకుడు మృతి

*చింతపల్లి,25జూన్,ప్రభాతవార్త:*



ప్రమాదవశాత్తు బైక్ చెట్టును ఢీకొన్న సంఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన బుధవారం తెల్లవారుజామున మండల పరిధిలోని అనాజిపురం గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ మండలం ఎల్లారెడ్డిబావి గ్రామానికి చెందిన చీకుమెట్ల అభి(23) హైదరాబాద్‌లోని హెయిర్ కటింగ్ షాపులో కుల వృత్తి చేసేవాడు. ఈ తరుణంలోనే బుధవారం రాత్రి విధులు ముగించుకుని తన మోటార్ సైకిల్‌పై స్వగ్రామానికి వెళుతుండగా,అనాజీపురం గ్రామ సమీపంలో మూలమలుపువద్ద అతివేగంగా చెట్టును ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.తెల్లవారుజామున అటుగా వెళుతున్న వాహనదారులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుని వివరాలు సేకరించి,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని నాంపల్లి సిఐ రాజు ప్రమాదగానికి గల కారణాలను తెలుసుకున్నారు. మద్యం మత్తుల, అతివేగంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు వెల్లడించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

*డిండి, జూన్ 25, ప్రభాతవార్త*




అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్టు డిండి ఎస్ఐ రాజు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ బుధవారం తెల్లవారుజామున గోనకల్ వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# కార్మిక హక్కులను రద్దు చేయడం సరైనది కాదు

ముసగాల జూన్ 25 ప్రభాతవార్త

కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను రద్దు చేయడం సరి అయినది కాదని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు అన్నారు. బుధవారం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ రామకృష్ణారెడ్డికి జులై 9న జరుగు సార్వత్రిక సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్



కోడ్ లుగా తీసుకువచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు. ఈ కోడ్ లు అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరమవుతుందని అన్నారు. భవిష్యత్తులో కార్మికులు సమ్మె హక్కుకు సైతం పరిమితులు ఏర్పడతాయన్నారు ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారని కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయ బడుతుందని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి కార్మిక చట్టాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అనంతు మైసయ్య గౌడ్, బి వీరబాబు, బి సైదులు , నరేష్, పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నడిగూడెం, జూన్ 25, ప్రభాతవార్త:

జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. బుధవారము మండల పరిషత్ కార్యాలయ అధికారులకు వినతి పత్రము అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికై సమగ్ర చట్టము చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికుల సర్వీసులను క్రమబద్ధీకరించాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యము కల్పించాలన్నారు. జులై 9 జరిగే సార్వత్రిక సమ్మె లో పాల్గొనేందుకు కార్మికులందరికీ అనుమతి ఇవ్వాలని కోరారు. మండల పరిషత్ సూపరిండెంట్ ఇమామ్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, సత్యనారాయణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ



ముసగాల జూన్ 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని ముకుందాపురం అనాథ వృద్ధాశ్రమంలో అన్న ప్రసాద వితరణ అయ్యప్ప దీక్ష అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాజు దేశ్ పాండే ఆదేశానుసారము, రాష్ట్ర అధ్యక్షులు బేతవోలు గురుస్వామి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ సూచనల మేరకు ముకుందపురము ఇందిరా అనాథాశ్రయము లో కోదాడ వారి ఆధ్వర్యంలో బరాడి రాము సునీత దంపతుల కుమారుడు జీవన్ సహాయంతో మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో కోదాడ సమితి ప్రెసిడెంట్ వంగవీటి నాగరాజు, కార్యదర్శి స్వామి పుల్లయ్య ,ప్రధానకార్యదర్శి బత్తిని కృష్ణ, కార్యదర్శి వెంకటేష్, తోట రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



నడిగూడెం, జూన్ 25, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నడిగూడెంలో బుధవారము ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. మండల ఇంచార్జ్ యలమర్తి రాము అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆ సంఘం జిల్లా ఇన్చార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాట్లాడుతూ జూలై 7న జరిగే 31వ ఎంఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేసి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ దిమ్మెలను గ్రామాల్లో నిర్మించాలన్నారు. ఎమ్మార్పీఎస్ సాధించిన విజయాలను తెలియజేయాలన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నో ప్రజల సమస్యలు పరిష్కరించడంతోపాటు ఏబిసిడి రిజర్వేషన్ సాధించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సైదులు, మిట్ట గనుపుల మోషయ్య, వందిటి నవీన్ కుమార్, గురువయ్య, మధు, లక్ష్మీ నారాయణ, వెంకట్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత



నడిగూడెం, జూన్ 25, ప్రభాతవార్త:

యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా నడిగూడెం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కరివిరాల మోడల్ స్కూల్లో విద్యార్థులకు డ్రగ్స్ నివారణ పై పెయింటింగ్, డ్రాయింగ్ పోటీలు బుధవారం నిర్వహించారు.డ్రగ్ రహిత సమాజం మన అందరి బాధ్యత అని నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించడంలో నేటి విద్యార్థులు ప్రధాన భూమిక పోషించాలని అన్నారు.గెలుపొందిన విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్ బహుమతులు ఇచ్చి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఔషధ మొక్కల ఉపయోగాలు తెలుసుకోవాలి



కోదాడ జూన్ 25, ప్రభాతవార్త:

ప్రకృతి ఇచ్చే ఔషధం చాలా గొప్పదని, ఎన్నో రకాల వ్యాధులకు ఈ ప్రకృతి ఇచ్చే ఔషధ మొక్కలు గొప్ప ఔషధమని రిటైర్డ్ డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహ్మద్ రఫియుద్దీన్ అన్నారు. కోదాడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జె. ఆదిత్య ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం లో భాగంగా పాఠశాల స్థాయిలో పర్యావరణహితంగా ఔషధ మొక్కల వనం ఏర్పాటు కోసం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఔషధ మొక్కలు ప్రతి ఒక్కరి ఇంట్లో ఉండాలని, ప్రతి ఒక్కరు ఔషధ మొక్కలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం తులసి మొక్క, పిపింటాకు, పల్లేరు కాయలు, మల్టీవిటమిన్, సరస్వతి, రణపాల,అశ్వగంధ, ఇన్సులిన్, నెల ఉసిరి, రెడ్డివారినానబెలాలు తెల్ల మద్ది, పిండి కూర, శంకు పుష్పి, వామ, సుగంధ పాల, మేక మెయ్యని ఆకు వంటి ఎన్నో ఉపయోగాలు ఉన్న మొక్కల గురించి వాటి విలువల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రకృతి నుంచి వచ్చే అనేక మొక్కలు ఎన్నో వ్యాధులకు ఔషధంగా పనిచేస్తాయని, ఔషధ మొక్కల గురించి మనం తెలుసుకుంటే ఎటువంటి ఇంగ్లీష్ మందులను వాడాల్సిన అవసరం లేదని వివరించారు. ప్రోగ్రామ్ ఇంచార్జ్ నగేష్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల లో వాటర్ హార్వెస్టింగ్ పిట్ ఏర్పాటు చేసుకొని వర్షపునీటి ప్రతి బొట్టును ఒడిసి పట్టుకొని భూగర్భ జలాలను పెంచాలని, పాఠశాలలో కంపోస్ట్ పిట్, కిచెన్ గార్డెన్, ఔషధ వనం పాఠశాలలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో సీజీఆర్ జిల్లా కో. ఆర్డినేటర్ మామిడి శంకరయ్య, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి



నడిగూడెం, జూన్ 25, ప్రభాతవార్త:

వ్యవసాయ, ఉద్యానవన శాఖలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేసి, పండ్ల తోటలు, కూరగాయలు వేసే రైతులకు, సబ్సిడీలు అందించి ప్రోత్సహించాలని పండ్లతోటల రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. బుధవారం మండల కేంద్రంలో దున్న రవి సాగు చేస్తున్న పందిరి కూరగాయల సాగును రైతుతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇస్తున్న సబ్సిడీలు తగ్గిస్తూ ,దేశానికి ఎన్నెముకైనా రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైనయని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రుణమాఫీ ,రైతు భరోసా, అనేక వాగ్దానాలు ఇచ్చి, రుణమాఫీ చేయకుండా షరతులు విధించి, రైతు భరోసా పాతవి, ఇవ్వకుండా చేతులు దులుపుకుందని,ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ ఉద్యానవన శాఖలలో ఖాళీ పోస్టులను భర్తీ చేసి, నిలిపివేసిన పలసాగర్ పథకాన్ని వర్తింపజేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

## మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

ముసగాల జూన్ 25 ప్రభాతవార్త



పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. బుధవారం జిల్లా పరిషత్ పాఠశాల లో విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై పెయింటింగ్ డ్రాయింగ్ ఏర్పాటు చేశారు. అనంతరం ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు ప్రథమ పాత్ర వహించాలన్నారు.నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని వ్యసనాలకు దూరంగా ఉండి నవ సమాజ నిర్మాణం లో భాగస్వామ్యం పుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ రైతులంతా చేయించుకోవాలి

నడిగూడెం, జూన్ 25, ప్రభాతవార్త:



నడిగూడెం మండలం సిరివరం వెంకట్రాంపురం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి ఏఈఓ ఉపేందర్ ,కేశవపురం సిఎస్సి సెంటర్ నిర్వాహకులు మేకల నాగరాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ని ప్రతి ఒక్క రైతు కచ్చితంగా చేయించుకోవాలని దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పసల్ బీమా యోజన తదితర పథకాలు వర్తిస్తాయని దీని ద్వారా రైతులకు ఒక గుర్తింపు నెంబర్ వస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు లబ్ధి చేకూర్చేపథకాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## శ్రీకర హాస్పటల్ ఆధ్వర్యంలో బరికేడ్స్ పంపిణీ

*బొమ్మలరామారం జూన్ 25 ప్రభాతవార్త*

: ఈసీఐఎల్ లో ఉన్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ శ్రీకర హాస్పటల్ ఆధ్వర్యంలో 10 బరికేడ్స్ ను స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం కు అందజేశారు. శ్రీకర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అఖిల్ దాడి. డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీకర హాస్పిటల్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం. మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో ముందుకు పోతున్నామని గ్రామీణ ప్రాంతాలలో హాస్పటల్ వైద్యం కోసం ఎంతగానో ఖర్చు చేస్తారని అలాంటి వారికి తక్కువ ధరల్లో తమ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్లో వైద్యం అందిస్తున్నవని తెలిపారు. ప్రమాదాలు జరుగు మూలమలుపులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా




ఉండడానికి తమ హాస్పటల్ తరఫునుండి పది బరికేడ్స్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సైకి అప్పుచెప్పయమని మునుముందు ప్రమాదాలు జరగకుండా ఏమైనా చర్యలు చేపట్టాలంటే ముందుంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ఉప్పల శ్యాంసుందర్ రెడ్డి. మయూర్. మెడికల్ అడ్మిన్ పూర్ణ రేఖ శరత్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

*బీబీనగర్, జూన్ 25 ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ట్రాఫిక్ ఆర్ఎస్ఐ సంతోష్ కుమార్, ఎస్సై నరసింహారావు తెలిపారు. మండల పరిధిలోని రాక్ వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో గురువారం రాచకొండ కమిషనరేట్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు నిబంధనలో పాటిస్తూ ప్రమాదాలు అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని తెలిపారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు హెల్మెట్, సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. కండిషన్ లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్ ఫోన్ చూడటం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు



గురవుతారని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లగించకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ సోమనాథం, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీరంజని, వైస్ ప్రిన్సిపాల్ ఎన్నారెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీ లోకి చేరిక

*ఆత్మకూరు(ఎం), జూన్ 25 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు చెంగోజు రామాచారి బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ప్రతికంఠం శాంతన్ రాజు, ఆలేరు నియోజకవర్గ టిఆర్ఎస్వి నాతి మల్లికార్జున్ గౌడ్, మండల నాయకులు యాస మహేందర్ రెడ్డి, గట్టు విశాల్, పంజాల రాజ గౌడ్, లోడి ప్రదీప్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు పన్నాల వెంకట్ రెడ్డి, ఎంపిటిసి పల్లెర్ల సత్యనారాయణ, నాయకులు కొలను



అంజిరెడ్డి, వల్లల రాములు, బత్తుల లక్ష్మీనారాయణ, మందుల పరశురాములు, బొల్లెపల్లి శ్రీహరి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, భూతరాజు చంద్రయ్య, కొలను కృష్ణారెడ్డి, వాకిటి నర్సిరెడ్డి, మందుల బిక్షపతి, మందుల కిష్టయ్య, మందుల కృష్ణంరాజు, మందుల రాజు, మందుల అనిల్, మందుల గణేష్, కొలను మల్లారెడ్డి, పన్నాల సిద్ధరంజన్ రెడ్డి, బల్లెపు బన్నీ, దాసరి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మండల మహాసభకు భారీగా తరలివచ్చిన కమ్యూనిస్టులు

*ఆత్మకూరు (ఎం), జూన్ 25 ప్రభాతవార్త:*

సిపిఐ పార్టీ మండల 13వ మహాసభ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించగా భారీగా కమ్యూనిస్టులు తరలివచ్చారు. యాస బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి పేదల సమస్యల కోసం పోరాటం చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు. మండల పరిధిలోని బునాది కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేసి, రైతులకు సాగునీరు అందించాలన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డులను అందజేయాలని, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. మండల కేంద్రంలో 30 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేసి 24 గంటల వైద్య సేవలు అందించాలని, మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కోరారు. అలాగే మండలంలోని రాయిపల్లి, మొరిపిరాల, కొరటికల్, రహీంఖాన్ పేట, కూరెళ్ళ గ్రామాలలో బిక్కేరు వాగులపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ, స్వాతంత్ర



సమరయోధులు బత్తిని యాదగిరి, రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆశికంటి లక్ష్మీ నరసయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు, మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, సహాయ కార్యదర్శి బత్తిని నరేష్, చేనేత సంఘం జిల్లా అధ్యక్షులు జల్ది రాములు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జక్క దయాకర్ రెడ్డి, మహిళా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం రాజమణి, సిపిఐ మండల గౌరవ అధ్యక్షులు సుల్తాన్ పురుషోత్తం, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి నయీమ్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి కూరెళ్ళ మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధిపేదలకు పెన్నిదని

*ఆత్మకూరు(ఎం), జూన్ 25 ప్రభాతవార్త:*

సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా అన్నారు. మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన మేడి శైలజకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.38000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సోలిపురం మల్లారెడ్డి, ఎండి జమాల్, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, వస్తువుల పెద్ద బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.






## పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్ ఇవ్వాలి

*రామన్నపేట, జూన్ 25 ప్రభాతవార్త*

పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ,అసెంబ్లీలో చేసిన బిల్లుకు గవర్నర్ ద్వారా జీవో తీయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీ ప్రకారం పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్లు ఇస్తామని ,అలాగే కామారెడ్డి డిక్లరేషన్ హామీను అమలు చేయాలని లేకుంటే ఆందోళనలను ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 60 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా 12!! దాటడం లేదని,ఇదెక్కడి ప్రజాస్వామ్యం ఇది అటవిక న్యాయమని విమర్శించారు. హామీలు ఇచ్చి తప్పించుకుందామంటే మరో తెలంగాణ ఉద్యమాన్ని చూస్తారని, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బీసీలకు స్థానిక సంస్థల్లో 42 రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, మహిపాల్ రెడ్డి, మోట నవీన్ కుమార్, పులిగిల్ల కృష్ణయ్య, ఆకిటి శివ,మోటి శివ, సాయి, మల్లేష్, విష్ణుమూర్తి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## రామన్నపేట నియోజకవర్గ సాధనే అఖిలపక్ష ప్రధాన లక్ష్యం

*రామన్నపేట, జూన్ 25 ప్రభాతవార్త*

రామన్నపేట ను తిరిగి నియోజకవర్గంగా సాధించేవరకు అఖిలపక్ష నాయకులు ఏకతాటి పైకి చేరి పోరాటాలు చేయాలని నాయకులు సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, తెలంగాణ ఉద్యమకారుల మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ ఎస్ కే చాంద్, టిడిపి మండల కన్వీనర్ ఎంపీ ఫసల్ తదితరులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక రహదారి బంగ్లా ఆవరణలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గాన్ని పునరుద్ధరించడమే కాకుండా మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో వంద పడకల ఆసుపత్రి గా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డిఎస్పి మండలాధ్యక్షులు నల్ల నరేందర్, బీఎస్పీ మండల నాయకులు గుని రాజు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి శంకరయ్య, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, తెలంగాణ ఉద్యమకారులు బొడ్డుపల్లి లింగయ్య ,గంగాపురం యాదయ్య,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు నోముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల కమిటీ ఎన్నిక

*ఆత్మకూరు(ఎం),జూన్ 25 ప్రభా తవార్త:*

కుమ్మరి సంఘం నాయకులు ఐక్యంగా ఉండాలని కన్వీనర్ దారిపల్లి ప్రవీణ్ కుమార్, కో కన్వీనర్ ఒరుగంటి గోపాల్, జిల్లా యువజన నాయకులు జీవిలికపల్లి వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలోని వైబిఆర్ గార్డెన్లో రాష్ట్ర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్దగల శ్రీ శ్రీ శ్రీ కనకాల కట్ట మైసమ్మ అమ్మవారికి తొలి బోనం జాతర విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం నూతన మండల కుమ్మరి సంఘం కమిటీని ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ కొత్తపల్లి గోవర్ధన్, కో కన్వీనర్ నరుకుడు బిందెల అంజయ్య, మండల సభ్యులుగా ఎలగందుల సైదులు, నరుకుడు బిందెల అబ్బయ్య, ఎలగందుల సత్తయ్య, ఎలగందుల వెంకన్న, ఎలగందుల స్వామి, కొత్తపల్లి అశోక్, ఎలగందుల మల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా మారాలి: సిఐ రాజు

*చింతపల్లి,25జూన్,ప్రభాతవార్త:*
డ్రగ్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా మారాలని నాంపల్లి సిఐ రాజు అన్నారు.బుధవారం మండల పరిధిలోని ఆదర్శ పాఠశాల (మోడల్‌స్కూల్)లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో యాంటీ నార్కోటిక్స్ డ్రగ్ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ రాజు,చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను చేరకోవాలని,ఉత్తమ ప్రతిభతో గురువులకు,తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని సూచించారు.భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలన్న లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు.యువత గంజాయి,డ్రగ్స్‌కు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు.ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా మారి డ్రగ్‌వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగించాలన్నారు.డ్రగ్స్‌కు అలవాటుపడి యువత తమమేథాశక్తిని వృధా చేసుకోవద్దని, వాటిని ఒకసారివాడినా వ్యసనంగా మారే ప్రమాదం



ఉందని,హెచ్చరించారు.గంజాయి,డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్,ఫ్యాషన్‌గా ఎంచుకుంటోందని,దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారని అన్నారు.భవిష్యత్ లక్ష్యాలను ఎంచుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు.స్కూల్స్,కాలేజీలు,ఇతర ప్రాంతాలలో డ్రగ్స్ తీసుకుంటున్నా,విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని వారు సూచించారు. కార్మికులు,నిర్భంధ కార్మికులు,బాలికలు ,మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు,బాల్య వివాహాలు,పిల్లలపై లైంగిక వేధింపులు,లైంగిక దాడులు,బలవంతంపు వ్యభిచారం,వేరే దేశాలకు అమ్మడం,యాంటి ర్యాగింగ్,సైబర్‌క్రైమ్,ప్రయాణంలో టీ సేఫ్ అప్లికేషన్,రోడ్డు భద్రత,డ్రగ్స్,ఈవ్‌టీజింగ్,కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు.మహిళలు



ఒంటరిగా ఆటోలు,బస్సులలో ప్రయాణించేటప్పుడు ఏదైనా అనుమానంగా అనిపిస్తే 100ను సంప్రదించాలని తెలిపారు.మహిళలు పలు జాగ్రత్తలు పాటించి ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ఉండాలని తెలిపారు.ఒకవేళ సైబర్ మోసాలకు గురైతే హెల్ప్‌లైన్ 1091,181,చైల్డ్ హెల్ప్‌లైన్ 1098/12 డయల్ 100విభిన్న సేవలకోసం వేర్వేరు నంబర్లను ప్రజలు ఉపయోగించేవారు వీటి స్థానంలో ఒకటే నెంబర్ 112కొనసాగుతుందని తెలిపారు.అన్ని అత్యవసర సేవలకు వేగంగా సమర్థవంతంగా స్పందించేందుకు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏకశిఖర వాసునికి ప్రత్యేక పూజలు

*భువనగిరి, జూన్ 25 ప్రభాతవా ర్త*
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఏకశిఖర వాసునికి బుధవారం విశేష పూజలు జరిగాయి. వేకువ జామున భక్తులచే నిజరూప అభిషేక దర్శనం, తో కార్యక్రమాలు ప్రారంభమై రాత్రి వరకు భక్తజనులు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకునే భక్తులు సాంప్రదాయ దుస్తులతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లని తీగల లక్ష్మీ నరసింహ చార్యులు నల్లన్ తీఘల్ లక్ష్మీ నరసింహ చార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం పూజలు చేపట్టి భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో, కమిషనర్ వెంకటరావు పర్యవేక్షణలో అధికారులు ఉద్యోగులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లు నిర్వహించారు. శ్రీ



స్వామివారి హుండీకి వివిధ కైంకార్యాల ద్వారా బుధవారం20, 87, 054 రూపాయల ఆదాయం వచ్చినట్లు అధికారులు చెప్పారు.శ్రీ స్వామి వారికి 608మంది భక్తులు తలనీలాలు సమర్పించారన్నారు.కళ్యాణ కట్ట ద్వారా 30,400 రూపాయలు, ప్రధాన బుకింగ్ ద్వారా 69,950 రూ. లు.కైంకర్యములు ద్వారా 800 రూ. లు.సుప్రభాతం ద్వారా 6,500 రూపాయలు, బ్రేక్ దర్శనం ద్వారా 1,10,700 రూపాయలు, వ్రతాలు ద్వారా 17,600 రూ. లు, వాహన పూజలు ద్వారా 2,200 రూ. లు. వి. ఐ. పి దర్శనం ద్వారా 1,35,000 రూ. లు.,ప్రచారశాఖ ద్వారా 8,100 రూ. లు.పాతగుట్ట ద్వారా 10,260 రూ. లు.కొండపైకి వాహన ప్రవేశం ద్వారా1,93,000 రూ. లు.యాదఋషి నిలయం ద్వారా41,162 రూ. లు.సువర్ణ పుష్పార్చన 23,000 రూపాయలు, శివాలయం నుండి 4,200 రూ లు. శాశ్వత పూజలు 21,000 రు. లు. పుష్కరిణ ద్వారా 600 రూపాయలు,ప్రసాద విక్రయం 6,93,820 రూ. లు. లాకర్స్ 360 రూ. లు. అన్నదానం 13,470 రూ. లు లీజెస్ 7,04,932 రు. లు వచ్చినట్లు తెలిపారు.

## అక్రమ ఇసుక నిల్వలపై కేసు నమోదు

*రాజాపేట జూన్ 25 ప్రభాతవా ర్త*
రాజపేట మండలం నమిల చౌరస్తా వద్ద అక్రమంగా ఇసుక డంపు లను స్వాధీనం చేసుకొని సంబంధిత శ్రీను గణేష్ లపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. జూన్ 25 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు . ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేం దుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాసవి, వాసవి వనిత క్లబ్ ల అన్నదానం





*హుజూర్ నగర్ టౌన్, జూన్ 25, ప్రభాతవార్త :*
హుజూర్నగర్ పట్టణానికి చెందిన వాసవి, వాసవి వనిత క్లబ్ లెజెండ్ ల ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ (అన్నదానం) స్థానిక దాతల సహకారంతో బుధవారం పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాని కులకు వాసవి భక్తులకు 400 మందికి అన్నదానం అందించారు. ఈ కార్యక్ర మంలో జెడ్ సి రామ నరేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపా రా వు, ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి, కార్యదర్శి తిపురి శెట్టి ప్రవళిక హరీష్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు, దాస నాగేశ్వరావు, మట్టపల్లి శ్రీమన్నారాయణ, దోర్నాల దయాకర్, పెండ్యాల నాని, ఆదినారాయణ, గెల్లీ పురుషోత్తం, గెల్ల కొండలరావు, బూరుగు శ్రీనివాస రావు, స్వామి గోపి, గుడిపాటి ప్రవీణ్, కనుమర్ల పూడి హనుమంతరావు, దోసపాటి నరసింహమూర్తి, ఊటుకూరు బా లాజీ, బూరుగు శీను, ఉప్పలంచు సతీష్, రాజేశ్వరి చల్లా నిత్యశ్రీ, చిల్లం చర్ల గీతా ఆనంద్, అరుణ, భూపతి వరలక్ష్మి, చేపూరి పావని సోమిశెట్టి స్రవంతి, మణి, అపర్ణ మోనిక, ఓరు గంటే లక్ష్మీ, మానస పాల్గొ న్నారు




## చొప్పరివారిగూడెంలో వీథిలైట్లు ఏర్పాటు



*చండూరు రూరల్,25జూన్,ప్రభాతవార్త:*
ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గ్రామాల అభివృద్ధికోసం ఎంతో కృషి చేస్తున్నారని, అందులోభాగంగా తన సొంత నిధులు వెచ్చించి చండూరు మండల పరిధిలోని చొప్పరివారిగూడెం గ్రామంలో 30 వీథిలైట్లను ఏర్పాటు చేసి,గ్రామాభివృద్ధికి సహకరించారని గ్రామ మాజీ సర్పంచ్ చొప్పరి అనురాధ వెంకన్న అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రాజు,జాల వెంకన్న,చొప్పరి శంకర్,గోవిందరాజు, భాస్కర్, వెంకన్న, గ్రామ కార్యదర్శి సంధ్య పాల్గొన్నారు.

## లిటిల్‌ఫ్లవర్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు ఎలాంటి అనుమతులు లేవు



*చండూరు, 25జూన్,ప్రభాతవార్త:*
చండూరు మున్సిపాలిటీలోని లిటిల్‌ఫ్లవర్ ఇంటర్నేషనల్ సిబిఎస్ఈ స్కూల్‌కు గత సంవత్సరంనుండి విద్యాశాఖ పరంగా ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న సందర్భంగా పాఠశాలను బుధవారం విద్యాశాఖ అధికారులు సందర్శించి రికార్డులను పరిశీలించి ప్రభుత్వ అనుమతులు లేకపోవడంతో పాఠశాలను మూసివేశారు.ఈ సందర్భంగా సిఎంవో కె.రవీందర్,ఎంఈవో ఉట్కూరు సుధాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఇలాంటి పాఠశాలలో చదివించడంవల్ల భవిష్యత్తులో మీ పిల్లలకు స్టడీకండక్ట్ సర్టిఫికెట్స్,టిసిలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు.ఆ పాఠశాలలో అడ్మీషన్స్ పొందవద్దని అన్నారు.మళ్లీ పాఠశాలను నడపవద్దని సూచించారు.

## మృత్యుంజయ హోమం



*అనంతగిరి జూన్ 25 ప్రభాత వార్త:*
శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా అర్చకులచే మృత్యుంజయ హోమాన్ని ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కొండపల్లి వాసు మాట్లాడుతూ అమావాస్య రోజున మృత్యుంజయ హోమంతో దీర్ఘాయుష్షు ఆరోగ్య దుష్ట శక్తుల నుండి రక్షణ పొందడానికి చేసే ఒక పవిత్రమైన వేడుకని తెలిపారు. అమావాస్య రోజున ఈ హోమం చేయడం ద్వారా పితృదేవతలను సంతృప్తి పరచవచ్చని అన్నారు.మృత్యుంజయ హోమం చేయడం వలన అకాల మరణం సంభవించదన్నారు.ఈ హోమం మానసిక,శారీరక ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని,అమావాస్య రోజున ప్రతికూల శక్తులు చురుకుగా ఉంటాయన్నారు.మరణ భయం నుండి ఉపశమనం పొందడానికి,దీర్ఘకాలిక అనారోగ్యం నుండి ఉపశమనం పొందడానికి,అకాల మరణం నుండి రక్షణ పొందడానికి,ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి, ఆధ్యాత్మిక విముక్తి కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు పందిరి వీరయ్య,కొండపల్లి కిషన్ రావు,ట్రస్ట్ సభ్యులు యరసాని కుమార్,కక్కిరేణి ప్రభాకర్, ఐతనబోయిన వెంకటేశ్వర్లు,కత్రం సుధాకర్ రెడ్డి,గరిడేపల్లి ఉపేందర్,దాతలు నరసింహారావు,రమేష్ దంపతులు తదితరులు పాల్గొన్నారు..

# రాజకీయ కుట్ర తోనే దౌర్జన్యం : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*చిట్యాల, జూన్ 25, ప్రభాతవార్త*

రాజకీయ కుట్రలతోనే మండలంలోని చిన్న కాపర్తి గ్రామానికి చెందిన శ్రీనివాస్ పై దౌర్జన్యం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం చిట్యాల లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎలాంటి నోటీసులు లేకుండా భవనాలను షెడ్డును కూల్చివేశారని విమర్శించారు. అధికారులు అధికార పార్టీ నాయకులకు తొత్తులగా మారి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కలెక్టర్ తో సహా అనేకమార్లు ఆర్జీలు పెట్టిన అధికారుల స్పందించలేదని తెలిపారు. గ్రామంలో మంచి పేరు ఉన్న శ్రీనివాసులు బదనం చేయడానికి కోసమే ఈ చర్యలు చేపట్టారని, శ్రీనివాస్ కు జరిగిన నష్టాన్ని భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు. నష్టపరిహారం చెల్లించకపోతే కోర్టుకు వెళ్తామని తెలిపారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు



పొన్నం లక్ష్మయ్య గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కోలను సతీష్ గౌడ్, జనగాం నరసింహ గౌడ్, జిట్ట బొందయ్య, కోనేటి ఎల్లయ్య, బొబ్బల శివశంకర్ రెడ్డి, కందటి రమేష్ రెడ్డి, ఆగు అశోక్, యాకరి నరేందర్, జోగు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో ఫీజు రాయితీ కల్పించాలి



*చిట్యాల, జూన్ 25, ప్రభాతవార్త*

చిట్యాల మండలంలో ని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం వసూలు చేసే ఫీజులలో ప్రత్యేక రాయితీ కల్పించాలని కోరుతూ టియుడబ్ల్యూ జే ఐజేయు ఆధ్వర్యంలో బుధవారం ఎమ్ఆర్సి కార్యాలయంలో ఎంఈఓ సైదా నాయక్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సైదా నాయక్ మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఫీజుల రాయితీ అంశంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అలాగే పాఠశాలలలో పుస్తకాలు, స్టేషనరీ మరియు ఇతర ఫీజుల లో రాయితీ ఇచ్చేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏళ్ల బయన్న మండల అధ్యక్షుడు మేండే వెంకన్న, ప్రధాన కార్యదర్శి పోకల కరుణాకర్, కోశాధికారి చెరుపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఏళ్ల వెంకన్న, సభ్యులు జిట్ట మల్లేష్, అమరోజు వెంకన్న తదితరులు ఉన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి

**కట్టంగూర్, జూన్ 25, ప్రభాతవార్త,** అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3, ఎల్ 4, వంటి నిబంధనలు చూడకుండా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి అన్నారు.బుధవారం డిండి మండల సిపిఐ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన నర్సింహారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం దిశగా ప్రభుత్వ పథకాలు ప్రజా పాలనలో ప్రజలందరికీ చేరువవ్వాలని, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను పొందేలా ప్రభుత్వం, అధికారులు ఆచరణలో అమలు చేయాలని అన్నారు. వీలైనంత త్వరగాడిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)డిండి మండలం 15వ, మహాసభలు జూన్ 29న, డిండి మండల కేంద్రంలోని ఎలకుర్తి జైపాల్ గార్డెన్ లో జరగనున్నా యన్నారు. ఈ మహాసభల విజయవంతానికి



పార్టీ శ్రేణులు తరలిరావాలని నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.మైనొద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, తిప్పర్తి విజేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు హనుమండ్ల కేశవులు, ఎలిమినేటి హుస్సేన్, సోమిడి శ్రీనయ్య, నూనె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ప్రభుత్వం

## వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి



**చిట్యాల రూరల్, జూన్ 25, ప్రభాతవార్త :** రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తోందని వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అన్నారు. తొమ్మిది రోజుల్లో రైతు భరోసా పథకం ద్వారా ఖరీఫ్ సాగుకు పెట్టుబడి సాయం పంపిణీ విజయవంతమైన నేపథ్యంలో బుధవారం చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని పీఏసీఎస్ కార్యాలయం ఆవరణలో రైతు భరోసా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం ఫ్లెక్సీలకు పీఏసీఎస్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, రైతులతో కలిసి చైర్మన్ క్షీ రాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతు భరోసా డబ్బులు రైతులకు అందజేసిన ఏకైక ప్రభుత్వం తమదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దేశబోయిన మల్లమ్మ సామిడి మోహన్ రెడ్డి, నాయకులు, రైతులు అంతటి నర్సింహ గౌడ్, కాటం సత్తయ్య, ఏనుగు పద్మారెడ్డి, దేశబోయిన మల్లేష్, టేకుల అంజిరెడ్డి, మామిడి శ్రీరాములు, మేడి స్వామి, అంతటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కట్టంగూర్ బిజెపి లో భారీ చేరికలు

*కట్టంగూర్, జూన్ 25, ప్రభాతవార్త*

భారతీయ జనతా యువ మోర్చా మండల అధ్యక్షులు బత్తిని



నాగరాజుగౌడ్, కాడింగు శ్రవణ్, చొక్కల్లా చరణ్, భూపతి సురేష్ ఆధ్వర్యంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డి.కె.అరుణ బిజెపి జిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్ రెడ్డి సమక్షంలో కట్టంగూర్ మండలంలోని దుగినెవెల్లి, ముత్యాలమ్మ గూడెం, బొల్లెపెల్లి చెర్వుఅన్నారం, తూర్పావి గూడెం, పెరిందేవి గూడెం గ్రామాల నుండి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నుండి యువకులు బిజెపి లో చేరారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి పనులకు, దేశ రక్షణకు, ఆకర్షితులై నరేంద్ర మోదీకి మద్దతుగా బిజెపి చేరుతున్నామన్నారు, పార్టీ బలోపేతం కోసం గ్రామ గ్రామానికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి రాబోవు ఎన్నికలలో విజయం సాధిస్తామన్నారు. పార్టీలో చేరిన వారు కాడింగు శివ,పులకరం శంకర్, గణేష్,రామకృష్ణ, హరిబాబు, నిఖిల్, రేకల శివాజీ, శ్రీకాంత్,సాయి, ఉపేందర్, కృష్ణ,పరమేష్, నాగరాజు లు చేరారు.




# కేతేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ కి స్వాగతం పలికిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు

*ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 25*



నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఉప్పల సతీష్, నల్లగొండ సిసిఎస్ నుండి కేతేపల్లికి బదిలీ అయ్యారు, అనంతరం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఉప్పల సతీష్ ని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్ రెడ్డి, డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు జటంగి వెంకట నరసయ్య యాదవ్, మార్కెట్ డైరెక్టర్ భయ్యా ముత్తయ్య, ఇను ఫాముల గ్రామ శాఖ అధ్యక్షుడు మాచర్ల శ్రీను కాంగ్రెస్ నాయకులు తదితరులు కలిసి సత్కరించి ప్రత్యేక ధన్య వాదములు తెలియజేశారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించి.. ఆర్థిక సాయం అందజేసి

*చిట్యాల రూరల్, జూన్ 25, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త ఈరమళ్ళ జగదీష్ తండ్రి చంద్రయ్య ఇటీవల అనారోగ్యం మృతి చెందగా బుధవారం ఆపార్టీ మండల అధ్యక్షుడు పీక వెంకన్న గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి చంద్రయ్య చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. మృతుడి కుమారుడిని పరామర్శించి, ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పొట్లపల్లి నరసింహ గౌడ్, మండల ప్రధానకార్యదర్శులు పున్న విష్ణు, ఆకుల వెంకన్న, ఎస్సీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పొలిమేర నర్సింహా, కార్యదర్శి వరికుప్పల నర్సింహా, బూత్ అధ్యక్షుడు మోర ధనుంజయ తదితరులు ఉన్నారు.

# లింగస్వామి కుటుంబానికి పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల, జూన్ 25, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ లోని 12వ వార్డుకు చెందిన మాజీ వార్డు కౌన్సిలర్ రెముడాల లింగస్వామి కుమారుడు గణేష్ మృతి చెందారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహం పై పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, సాగర్ల గోవర్ధన్, ఇబ్రహీం తదితరులు ఉన్నారు.

# జులై 9న దేశవ్యాప్త సమ్మెని జయప్రదం చేయండి

**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి**





**నల్గొండ టౌన్ జూన్ 25, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నల్లగొండ నియోజకవర్గం విస్తృత సమావేశం దొడ్డి కొమురయ్య భవన్లో జరిగింది ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ.. కార్మికులకు ప్రమాదకరంగా ఉన్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించు కోవాలని కేంద్రా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలో మరింత దూకుడుగా అమలు చేస్తుంది అని ఆయన అన్నారు. కార్మిక వర్గ సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తెచ్చింది అని ఆయన అన్నారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోడ్స్ ను అమలు ఐదు సంవత్సరాలు ఆలస్యమైనా ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే విదంగా చేస్తుంది అని అన్నారు. 202526 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలను అనుగుణంగా కేటాయింపులు చేసింది అని ఆయన అన్నారు. సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టి సామాన్యులపై భారాలను మోపింది అని ఆయన అన్నారు. కార్పొరేట్ గుత్తా సంస్థలకు, పెట్టుబడిదారులకు వేల కోట్ల రాయితీలు ప్రకటించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి నిరుద్యోగం,అధిక ధరలు, ఆకలి, అవమానాలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోరు అని ఆయన మండి పడ్డారు. హమాలి, రవాణ రంగా కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు కార్మికులకు ఉపయోగపడే విధంగా మోటార్ వాహనాల చట్టం 2019కి సవరించాలని ఆయన అన్నారు. ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జాతీయ రహదారులపై డ్రైవర్లకు అన్ని సౌకర్యాలతో రోడ్డు పక్కన వసతి సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు పెట్రోల్ డీజిల్ ధరలు మరియు టోల్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు అన్ని రంగాల కార్మికుల సమస్యల పరిష్కార కోసం దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.నూతనంగా సిఐటియు నల్గొండ పట్టణ కన్వీనర్ గా అవుట రవీందర్, నల్గొండ మండల కన్వీనర్ గా పోలే సత్యనారాయణ, తిప్పర్తి మండల కన్వీనర్ గా భీమగాని గణేష్ తిరిగి ఎన్నికయ్యారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య జిల్లా కమిటీ సభ్యులు కె విజయలక్ష్మి, అద్దంకి నరసింహా, కోట్ల అశోక్ రెడ్డి, సలివోజు సైదాచారి, గంజి నాగరాజు, పల్లె నగేష్, మంత్రాల మంగమ్మ , కత్తుల యాదయ్య, జేరిపోతుల సైదులు, వెంకట్ రెడ్డి, సాగర్ల మల్లయ్య, ఎర్ర సౌజన్య, పి సరిత, మిరియాల శ్రీవాణి, పెరిక కృష్ణ, పేర్ల సంజీవ, పందుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**60 సంవత్సరాల మహిళ కడుపులో నుండి 6 కిలోల కణితి తొలగింపు శస్త్ర చికిత్సను విజయవంతం చేసిన డాక్టర్ల బృందాన్ని అభినందించి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్: అరుణకుమారి**





**నల్గొండ టౌన్ జూన్ 25, ప్రభాతవార్త:** ఇటీవలే నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ల బృందం బుధవారం మరో అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించారు. నల్గొండ జిల్లా పర్వేదుల గ్రామానికి చెందిన 60 సంవత్సరాల మహిళ గత రెండు సంవత్సరాలుగా కడుపు నొప్పితో బాధపడుతు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రికి వైద్యం నిమిత్తం వచ్చింది. ఆస్పత్రిలోని వైద్యులు ఆ మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆమె కడుపులో కణతి ఉన్నట్లు గుర్తించారు. మహిళ కుటుంబ సభ్యుల సమ్మతితో బుధవారం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆ మహిళకు ఆపరేషన్ చేసి సుమారు 6 కిలోల బరువున్న 30!!30 సెంటిమీటర్లు కలిగిన కణతిని తొలగించారు. ఈ అరుదైన శాస్త్ర చికిత్సలో సర్జన్ల బృందం డాక్టర్ శ్రీకాంత్ వర్మ, డాక్టర్ నిఖిత, డాక్టర్ వంశీ, డాక్టర్ దివ్య, అనస్తీషియా బృందం డాక్టర్ బద్రి నారాయణ, డాక్టర్ నవీన్, డాక్టర్ సుధా, డాక్టర్ గిరి, డాక్టర్ శ్వేత లు సుమారు నాలుగైదు గంటల పాటు శ్రమించి ఈ కణతిని తొలగించారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యంత అదునాతన వైద్య పరికరాలు ,వైద్య సదుపాయాలు,డాక్టర్లు ఉన్నందున ఇలాంటి ఆపరేషన్లు నిర్వహించ గలుగుతున్నామని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణకుమారి తెలిపారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా చేసిన డాక్టర్ల బృందాన్ని ఆమె అభినందించారు.

# ఎమర్జెన్సీకి 50 ఏళ్లు మాజీ ఎమ్మెల్యే శ్రీ కొండేటి శ్రీధర్



**కట్టంగూర్, జూన్ 25, ప్రభాతవార్త** దేశంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ నేటికీ 50 సంవత్సరాలు పూర్తి చేసుకుందని భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే శ్రీ కొండేటి శ్రీధర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మండలానికి చెందిన పలువురు బిజెపి నాయకులు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దాదాపు 21 నెలల పాటు మానవ హక్కులను ఉల్లంఘించారన్నారు. బిజెపి ఆధ్వర్యంలోనే అన్ని విధాలుగా ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మండల వెంకన్న, పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్, కట్టంగూరు మండల పార్టీ అధ్యక్షు లు నీలం నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సేవా తత్పరతను పెంపొందించాలి



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 25** విదద్యార్థులో సమాజం పట్ల బాధ్యతా, సేవా త్తరత పెంపొం దించాలని ఎంజియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి అన్నారు. బుధారం మహాత్మా గాంధీ వి శ్వ వి ద్యా ల య ం ం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం అధికారిగా అధ్యాపకులు డి శ్రీనివాసును నియమిస్తూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా మద్దిలేటి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థులకు సేవా తత్పరతను అలవర్చి మంచి పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించాలని, సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థులు సామాజిక అవగాహన పెంపొందించుకొని దేశ సేవకు పునర్ అంకితం అయ్యేలా తీర్చిదిద్దాలని సూచించారు.

## నల్లగొండ వార్త

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**తిప్పర్తి ఎస్సై శంకర్**



**తిప్పర్తి జూన్ 25 ప్రభాతవార్త** యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన దేశాన్ని నిర్మించాలని తిప్పర్తి ఎస్సై శంకర్ అన్నారు.బుధవారం నాడు తిప్పర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాదక ద్రవ్యాలు ఆరోగ్యం ను క్షి ణింప చేయడమే కాకుండా మానసికంగా బలహీనులుగా మారుస్తామని ఆయన అన్నారు. సమావేశంనకు ముందుగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. అనంతరం మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు భిక్షపతి,ఉపాధ్యాయులు చిటుప్రోలు సదానందం, దామోదర్ రెడ్డి, వెంకటయ్య, జానకి రాములు,పోలీస్ సిబ్బంది రమేష్, రాంరెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు

# లీలాదేవికి ఎమ్మెల్యే వేముల ఘన నివాళి



**చిట్యాల రూరల్, జూన్ 25, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట్ల లక్ష్మారెడ్డి సతీమణి లీలాదేవి మృతి చెందగా బుధవారం ఆమె స్వగృహంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ఆమె చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. లీలాదేవి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆమె భర్త లక్ష్మారెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మనోధైర్యాన్ని కల్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట డీసీసీ కార్యదర్శి పోకల దేవదాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, అద్దెల లింగారెడ్డి, జడల చిన్నమల్లయ్య, ఓర్సు రాజ్ కుమార్, తెల్సూరి సైదులు, నాగరాజు, కుర్రు యాదయ్య పాల్గొన్నారు.

# సుధాకర్ మతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 25** నార్కెట్ పల్లి పట్టణనికి చెందిన యానాల సుధాకర్ రెడ్డి బుధావారం అకాల మరణం చెందారు.ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఆయన మృతదేహానికి పూలమాల వేసి "శ్రద్ధాంజలి" ఘటించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల నర్సింహా,పట్టణ పార్టీ అధ్యక్షులు జేరిపోతుల భరత్, నాయకులు బోడ శంకర్, బాణాల భాస్కర్ రెడ్డి, మంద నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ రాకెట్ ముఠా అరెస్ట్

**-బాధితులలో కోదాడవాసి**
**- దాతలను బాధితులను మోసం చేస్తున్న వైనం**
**- డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి వెల్లడి**



కోదాడ, జూన్ 25, ప్రభాతవార్త: వైద్య పరంగా కోదాడ పట్టణం అభివృద్ధి చెంది వివిధ రకాల వైద్య నిపుణులు పట్టణంలో వైద్యశాలలు స్థాపించి సేవలను అందజేస్తున్న క్రమంలో వైద్య పరంగా మోసం చేసే వ్యక్తులు సైతం కోదాడలో పెరగడం పట్టణంలో ఆందోళన కలిగిస్తుంది. కిడ్నీలు ఫెయిల్ అయిన వ్యక్తులను డయాలసిస్ కేంద్రాల వద్ద వెతికి కిడ్నీలను అందిస్తామని చెప్పి లక్షల్లో వసూలు చేస్తూ మోసం చేస్తున్న ముఠా ఒకటి కోదాడ పోలీసులకు బుధవారం పట్టుబడటం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. బుధవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం కు చెందిన మొత్తం పదిమంది నిందితులు ముఠాగా ఏర్పడి విజయవాడలోని కిడ్నీ డయాలసిస్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ కిడ్నీ వ్యాధి బాధితులను పరిచయం చేసుకొని, కిడ్నీలు మార్పిడి చేయిస్తామంటూ మాయ మాటలు చెప్పి పెద్ద మొత్తంలో దందా చేస్తున్నట్లు వెల్లడించారు. చికిత్స కు అవసరమైన అనుమతులు, ధ్రువీకరణలు ,రక్త నమూనాలు ఫోర్జరీ సంతకాలతో సిద్ధం చేసి ఆపరేషన్కు బాధితులను , దాతను తయారుచేసి డబ్బులు తీసుకుని ఇంకొద్ది సమయంలో ఆపరేషన్ అనగా ముఠా అక్కడి నుండి పారిపోయి డబ్బులు పంచుకుంటున్నట్లు వెల్లడించారు. 2024 డిసెంబర్ నెలలో పట్టణ పరిధిలోని శ్రీరంగపురానికి చెందిన నరేష్ అనే వ్యక్తికి విజయవాడలో కిడ్నీ మార్పిడి చేయిస్తామంటూ ఫోర్జరీ స్టాంపులు గుంటూరులో తయారు చేయించి క్లియరెన్స్ సర్టిఫికెట్లపై స్టాంపులు వేసి అతనిని నమ్మించి 22 లక్షల రూపాయలు తీసుకొని ఆపరేషన్ సమయంలో డాక్టర్ కుఇవ్వకుండా వెళ్లినట్లు బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసి ఈ ముఠా గుట్టు విప్పారు. ఇప్పటివరకు సుమారు పదిమంది వరకు ఈ ముఠా చట్ట విరుద్ధంగా కిడ్నీలు మార్పిడి చేయించినట్లు వెల్లడైంది. ముఠాలో ఆరు గురు చిక్కగా మరో నలుగురు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల్లో కడుపూరి తాతారావు, కొండం రమాదేవి, బొందిలి పృద్వీరాజు, కొడాలి బాబూరావు, కందుకూరి విష్ణు వర్ధన్ బాబు, మహమ్మద్ సర్దార్, లు పోలీసుల కు చిక్కగా మరో నలుగురు పరారీలో ఉన్నారన్నారు. కిడ్నీలు ఫెయిల్ అయిన బాధితులు కిడ్నీలను మార్పిడి చేయిస్తామని చెప్పే అపరిచిత వ్యక్తులను నమ్మి మోసపోవద్దన్నారు. కిడ్నీల మార్పిడికి ప్రభుత్వంలో ఒక వ్యవస్థ ఉంటుందన్నారు. బాధితులు ఆ వ్యవస్థల ద్వారానే తమ సమస్యను పరిష్కరించుకునే దిశగా ప్రయత్నించాలని ఆయన సూచించారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సిఐ శివశంకర్ ఎస్ఐ సుధీర్, సిసిఎస్ సీఐ శివకుమార్, సిబ్బంది లను డీఎస్పీ అభినందించారు.

## ఘనంగా సుదర్శన నర్సింహ హోమం



మేళ్లచెరువు జూన్ 25 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సుదర్శన నర్సింహహోమం, అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ప్రియానగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీవిజయ గణపతి దేవాలయంలో, లక్ష్మిగణపతి హోమములు, పం చామృత అభిషేకములు, మంగళ హారతులు, విశేష అర్చనలు, పూజలు, గుడిసేవలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్య లు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వా మదేవ శివాచార్య అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# డ్రం సీడర్ తో అధిక దిగుబడులు



గరిడేపల్లి, జూన్ 25, ప్రభాతవార్త : వరి సాగులో డ్రం సీడర్ తో పాటు వెదజల్లే పద్ధతులను పాటించినట్లయితే రైతాంగం అధిక దిగుబడులను సాధించవచ్చు అని భారతీయ వరి పరిశోధనా స్థానం పంటల ఉత్పత్తి విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ మహేంద్ర కుమార్ పేర్కొన్నారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం రాజేంద్రనగర్ లోని ఐ సి ఏ ఆర్ భారతీయ వరి పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సి ఎస్ ఆర్ ఫండ్ సహకారంతో ఒరి సాగులో నేరుగా విప్పే పద్ధతిపై రైతులకు శిక్షణ కల్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన రైతుల నిర్దేశించి మాట్లాడుతూ వరి సాగులో డ్రం సీడర్, వెదజల్లే పద్ధతి ఉపయోగించడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించవచ్చు అన్నారు. వీటితోపాటు వరి పంటను కలుపు మందును డ్రోన్ ద్వారా పిచికారి చేసే విధానంపై శిక్షణ అందించారు. ప్రతి సీజన్లో వరి పంటలో రైతులకు ఎదురయ్యే చీడపీడల సమస్యలపై, నీటి యాజమాన్య పద్ధతులపై, కలుపు యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. రైతాంగం వరి పంటలో శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా అనేక ప్రయోజనా లను పొందే అవకాశం ఉంటుందన్నారు. పంటలు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం శాస్త్రవేత్తల ద్వారా సలహాలు పొందాలని వాటిని పాటించడం ద్వారా వరి పంటలో మంచి ఫలితాలను పొందవచ్చు అన్నారు. అనంతరం కె వి కె గడ్డిపల్లి శాస్త్రవేత్త డి నరేష్ రైతులకు విత్తనాల ఎంపికను చేసుకుని విషయంపై అవగాహన కల్పించారు. దీంతోపాటు అధిక దిగుబడి నిచ్చే వరి వంగడాలపై ఆయన రైతులకు వివరించారు. భారతీయ వరి పరిశోధన స్థానం, మృత్తిక శాస్త్రవేత్త డాక్టర్ బజేంద్ర రాపిడి మినీ సాయిల్ టెస్టింగ్ కిట్టు ద్వారా భూసార పరీక్షలు ఏ విధంగా చేయాలో రైతులకు ప్రత్యక్షంగా చూపించారు. కార్యక్రమంలో కె వి కె శాస్త్రవేత్తలు ఏ. కిరణ్, సిహెచ్. నరేష్, ఆదర్శ, సుగంధి, భారతీయ వరి పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ సాయిప్రసాద్, డాక్టర్ కె సురేఖ, డాక్టర్ కవి రాజు, రైతులు అరవింద్, అంజయ్య, సైదులు, నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవస్థాపక దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



నేరేడుచర్ల జూన్ 25 ప్రభాతవార్త

జులై 7న జరిగే ఎమ్ ఆర్ పి ఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు కోరారు, బుధవారం నేరేడుచర్లలో నిర్వహించిన ఎమ్ ఆర్ పి ఎస్. ఎంఎస్ పి ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో ఎమ్ ఆర్ పి ఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని, ప్రతి గ్రామంలో దిమ్మెలు నిర్మించుకోవాలని సూచించారు, ఈ సమావేశానికి నేరేడుచర్ల అధ్యక్షుడు యుడవల్లి అరుణ్ అధ్యక్షత వహించగా ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులుచింత వినయ్ ఏపూరి రాజు ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి, హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ నేరేడుచర్ల ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పాలకీడు మండల ఇన్చార్జి ఇంజమూరి మల్లయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి మొలుగురి రాజు, టౌన్ అధ్యక్షుడు ఇంజమూరి పున్నయ్య , గ్రామ అధ్యక్షులు మిడతపల్లి శ్రీను , మాతంగి సతీష్, పల్లె విజయ్ కుమార్, ఆర్య శ్రీకాంత్, నాగేష్, సైదులు, గోవర్ధన్, వెంకటేష్, శ్రీనివాస్, అంజి, శ్రీను, నాగరాజు, సుధాకర్, సూర్య, సోమేష్, ఉదయ్, గౌతం, మధు, సిద్దు తదితరులుపాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సహకారం



మఠంపల్లి. జూన్ 25 ప్రభాతవార్త.

పెదవీడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యొక్క అభివృద్ధి మరియు మౌలిక వసతుల కల్పన కొరకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు (200405 ఫీఫీది బ్యాచ్) 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కీతా శ్రీనివాసరావు అందించడంజరిగింది. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలను గుర్తు పెట్టుకొని ఆ పాఠశాల యొక్క ఉన్నతి కోసం పూర్వ విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమని అలాగే ఈ పాఠశాల ఉన్నతకి మరియు విద్యార్థుల సంఖ్యను పెంచుతూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దటంలో కీలక పాత్ర పోషిస్తామని తెలియజేయడం జరిగింది. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గవర్నమెంట్ పాఠశాలల్లో అత్యంత విద్యార్హత కలిగిన ఎంతో సబ్జెక్టు మరియు అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారు. కాబట్టి ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి గవర్నమెంట్ పాఠశాలను విస్మరించకుండా ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల అనుభవాన్ని ఉపయోగించుకొని మీ పిల్లల బంగారు భవిష్యత్తుకుబాటను ఏర్పరచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు పాఠశాల ఉపాధ్యాయ బృందము పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## నోటు పుస్తకాల పంపిణీ

నేరేడుచర్ల జూన్ 25 ప్రభాతవార్త



ప ీ ఎ ం ( శ్రీ నే రే డ ు చ ర్ల జిల్లా పరిషత్ ఉన్నత పా ం ్ శా ల ల లో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ కేతిరెడ్డి శ్రావణి ద ్ ం ఎ ్ త ్ ు ల సహకారంతోనూతనంగా చేరిన 30 మంది 6 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు తెలుగు హిందీ ఆంగ్లము చేతి వ్రాత పుస్తకాలను అందజేశారు ఈకార్యక్రమంలోప్రధానోపా ధ్యాయులు బట్టు మధు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి కార్యదర్శి సైదిరెడ్డి ఉపాధ్యక్షులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి బొబ్బర్ల పురుషోత్తం రెడ్డి చిలక రాజు శ్రీను సభ్యులు సరికొప్పుల నాగేశ్వరరావు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పి వీరబాబు ఎం సైదులు ఎం జానకి రాములు శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహ రావు మాధవి ఎం భానుమతి ఎం నాగమణి వై జానయ్య కె వెంకటరెడ్డి బికోజి బాలు ఎన్ వెంక టేశ్వర్లు టి రామమూర్తి బికోజి ఎం బాలు ఎం యాదగిరి కే శ్రీని వాస్ రెడ్డి కే శ్రీనివాసరావు లాల్ సాహెబ్ సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## బ్లాస్టింగ్ వెంటనే నిలిపివేయాలని ధర్నా.

మఠంపల్లి. జూన్ 25 ప్రభాతవార్త.

నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్ నిర్వహిస్తున్న నాగార్జున సిమెంట్ పరిశ్రమపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బ్లాస్టింగ్ వెంటనే నిలిపివే యాలని బుధవారం గుండ్లపల్లి గ్రామస్తులు సమీప క్వారీలో జరుగుతున్న బ్లాస్టింగ్ నిలిపివేసిఅక్కడే ఆందోళన ధర్నా నిర్వహించారు. ఎన్సీఎల్ పరిశ్ర మ వారు ఇష్టానుసారంగా చేపడుతున్న బ్లాస్టింగ్ తో తమ ఇండ్లలో గోడలు క్రాకులు వస్తున్నాయని ఇండ్లు పాక్షి కంగా దెబ్బతింటున్నాయని బ్లాస్టింగ్ చేయాల్సిన సర్వే నెంబర్లు కాకుండా వేరే క్వారీలో బ్లాస్టింగ్ నిర్వహి స్తుండ డంతో గ్రామం పక్కనే ఉండడంతో ఇండ్లలోఉన్నచిన్నపిల్లలుపెద్దలు భయాం దోళన చెందుతున్నారని అధికారులు వెంటనే స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న



# బనకచర్లపై బారాస నాయకుల అసత్య ప్రచారం మానుకోండి.

మిర్యాలగూడ. జూన్ 25 ప్రభాతవార్త



గోదావరి నది పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనక చర్ల ప్రాజెక్టుపై బారాస నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను మానుకోవాలని టిడిపి మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బారాస నాయకులు బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తామంటే ఒప్పుకునేది లేదంటూ ప్రగల్భాలు పలుకుతున్నారని నాడు ఏపీ ముఖ్యమంత్రి జగన్, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసుకున్న చీకటి ఒప్పందం మేరకు బానకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చారన్నారు. ఆ విషయాన్ని మర్చిపోయి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బారాస ప్రభుత్వ సమయంలో జరిగిన ఫోన్ టాపింగ్, కాళే శ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి బండారాన్ని కప్పిపుచ్చుకోవడం కొరకే బన క చర్ల ప్రాజెక్టు అంశాన్ని తెరపైకి తెచ్చి సెంటిమెంటుతో రాజకీయ పబ్బం కడుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిలుకల వెంకన్న యాదవ్, నసీరుద్దీన్ బాబా, నూకపంగ కాశయ్య, అనంతరాములు, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు మచ్చ సైదులు, చావల వెంకటేశ్వర్లు, రమేష్ నాయక్, ప్రభాకర్ పటేల్, లింగా నాయక్, కాంతాచారి తదితరులున్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి


మిర్యాలగూడ జూన్ 25



దేశవ్యాప్తంగా వివిధ కార్మిక సంఘాలు తమ డిమాండ్ల సాధన, సమస్యల పరిష్కారానికి, 4 లేబర్ కోడ్ల రద్దు కోరుతూ జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పాల్గొంటారని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బొండు పార్వతి, స్వరాజ్యం జిల్లా కమిటీ సభ్యురాలు రషిద, గాయం ప్రమీల, ఇంద్రపల్లి సైదమ్మ, డివిజన్ కార్యదర్శి తుడి అరుణ, ప్రమీల, రాధాబాయి, లక్ష్మి మలు బుధవారం మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమతకు సమ్మె నోటీసు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలను కార్మిక చట్టం పరిధిలోకి తీసుకురావాలని, టీచర్లు, హెల్పర్లను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం టీచర్లకు రూ.32,000, హెల్పర్లకు రూ.26,000లు ఇవ్వాలని, 45, 46వ ఐఎల్సి ప్రకారం ఇఎస్ఐ, ఇపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలి, నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని, ఐసిడిఎస్ ను రద్దు చేసే ఆలోచన రద్దు చేయాలని, ప్రైవేటీకరణ ఆలోచన విరమించాలని, ఐసిడిఎస్ లబ్దిదారులకు సంక్షేమ పథకాలను కొనసాగించాలని సమ్మెలో పాల్గొంటున్నట్టు తెలిపారు.

# గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

మిర్యాలగూడ. జూన్ 25 ప్రభాతవార్త



ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం( ఏబిబిఎస్ఎస్) మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడిగా దామరచర్ల మండలం గణేష్ పాడ్ గ్రామానికి చెందిన కొర్ర నాగు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని బుధవారం హైదరాబాద్ లో రాష్ట్ర అధ్యక్షుడు సభవత్ రాములు నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా నాగు నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో 40వేల గిరిజన జనాభా ఉందని. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు పాటుపడతానన్నారు గిరిజనుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉండాలని కోరారు. గిరిజనులపై జరుగుతున్న దాడులను సమర్థవంతంగా తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 27న నాగు నాయక్ అధ్యక్షతన జరిగే శాసన మండలి సభ్యులు కేతవత్ శంకర్ నాయక్ సన్మాన సభను విజయవంతం చేయాలని బంజారా సంఘం నాయకులు సిద్దు నాయక్, దీరావత్ రవితేజ నాయక్ లు కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాగు నాయక్ ఎన్నిక పట్ల బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, గోపి నాయక్, మక్త నాయక్, నెహ్రూ నాయక్, సైదానాయక్, జామ్లు నాయక్ హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్న కలెక్టర్

మిర్యాలగూడ. జూన్ 25 ప్రభాతవార్త :



బాలికల విద్య సమాజానికి వెలుగని ఆ దిశగా వారు పయనించి నిర్దేశిత ఉన్నత లక్ష్యాల కనుగుణంగా పయనించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మిర్యాలగూడ మండలం దుబ్బ తండా గ్రామంలో గల మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖిఖి ఆడపిల్లల. సాధికారిత ఖిఖి కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు విద్యపై ప్రాముఖ్యత, రుతుక్రమ సమస్యలు, బాల్యవివాహాల నివారణ, సరైన వయసులోనే యువతీ యువకులు వివాహం చేసుకోవాలని, పిల్లలు మానసిక పరువకు పరిపక్వత కలిగి సమాజంలో ఎదురవుతున్న పలు సమస్యల గురించి వివరించి వాటిని ధైర్యంగా ఎదుర్కొనే విధంగా ఉండాలన్నారు. బాలికలకు సేఫ్ టచ్ అంతసేపు టచ్ పై అవగాహన కల్పించి, వారు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, బాలికలు ఎదుర్కొనే సమస్యల పట్ల అవగాహన, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. చదువుపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. జిల్లా మహిళాభివృద్ధి అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహాల పైన హెల్ప్ లైన్ నెంబర్(1098), పిల్లల పైన లైంగిక నేరాల నుండి రక్షణ( ఫోక్సో యాక్ట్ ), మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించారు. మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ రేఖల మమత మాట్లాడుతూ బాలికల వ్యక్తిగత పరిశుభ్రత, జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు, సీజనల్ వ్యాధుల నివారణ పట్ల అవగాహన కలికి ఉన్నటువంటి కిశోర బాలికలు రక్తహీనతలు తగ్గించుకునేందుకు పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు హేమాంజలి, ఐ సి పి ఎస్ వెంకన్న, జిల్లా ప్రెషర్ అధికారి చరిత, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కేస రవి, ఆలగడప వైద్యులు మోహిద్, రూప, డి సి పి ఒ గణేష్, ఎంఈఓ లు లావూరి బాలు నాయక్. సరస్వతి, పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వాణి, నజీ మా బేగం మహమ్మద్, పద్మ, లీలా కుమారి, నాగమణి, ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కవిత, చిన్న రాయుడు, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# సన్నబియ్యంలో కల్తీ నివారించాలి..

మిర్యాలగూడ. జూన్ 25 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపులు ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో కల్తీ జరుగుతుందని టి.ఆర్.జి.యస్ రాష్ట్ర అధ్యక్షులు దీరావత్ రవి నాయక్ ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏటా రూ.13 వేల కోట్ల వ్యయం చేస్తున్నట్లు గొప్పలు చెబుతున్న ప్రభుత్వం కల్తీ బియ్యం ఇవ్వడం శోచనీయం అన్నారు. కొన్ని చోట్ల పురుగులు, రాళ్ళ, మట్టి పెడ్డలతో పాటు బియ్యం ఉడకడం లేదన్నారు. నాణ్యత పై ప్రభుత్వం దృష్టి సారించి మెరుగైన బియ్యం అందజేయాలని, లేనిపక్షంలో అన్ని సివిల్ సప్లై కార్యాలయాల ఎదుట ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో టి.ఆర్.జి.ఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు దీరావత్ శ్రీను నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనవత్ శ్రీను నాయక్, జిల్లా నాయకులు చిట్టి బాబు, నాగునాయక్, రవీందర్, అనిల్ నాయక్ తోపాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.






# మృతునికి కుటుంబానికి సంతాపం.

నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 25

నార్కెట్పల్లి పట్టణ కేంద్రానికి చెందిన యానాల సుధాకర్ రెడ్డి అకాల మరణం చెందారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ బుధవారం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట స్థానిక నాయకులు కళ్ళెం ముత్యం రెడ్డి, వేముల నరసింహ, సామ సత్తిరెడ్డి ,ముక్కెర మహేష్, గోదల వెంకటరెడ్డి ,దాసరి రమేష్, గూడూరు కొండల్ రెడ్డి ,దూదిమెట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ. జూన్ 25 ప్రభాతవార్త



ప్రభుత్వ, ప్రైవేట్ విద్య సంస్థలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని బి ఆర్ ఎస్ వీ రాష్ట్ర నాయకులు ఎం డీ షోయబ్ కోరారు. ఈ మేరకు బుధవారం మిర్యాలగూడ ఎం ఈ ఓ బాలు నాయక్ ని కలిసి వినతి పత్రం సమర్పించి మాట్లాడారు. పాఠశాల లు ప్రారంభమై పది రోజులు దాటినా ఇంత వరకు పూర్తి స్థాయిలో పాఠ్య పుస్తకాలు అందలేదన్నారు. మధ్యాహ్న భోజన విషయంలో శుభ్రత పాటించడం లేదని ఆరోపించారు. అర్హత లేని వాళ్ళతో పాఠాలు బోధిస్తున్న రని తక్షణమే విద్యాశాఖ అధికారులు తనిఖీ చేసి నిబంధనలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, చిన్నాల అంజి యాదవ్ లింగంపల్లి ఏసు. పరమేష్ .జమీర్. సురేష్ యాదవ్ బీమ్లా నాయక్ నగేష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థినిల విద్యతోపాటు భద్రతను చూడాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి.



త్రిపురారం. ప్రభాతవార్త: ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినిల విద్యతోపాటు వారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం స్థానిక వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమవసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వసతి గృహంలోని అన్ని గదులను ప్రత్యేకంగా పరిశీలించి విద్యార్థుల సంఖ్య అందిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న భోజనం, పరిసరాల పరిశుభ్రత తదితరములపై నిర్వాహకులు మండడి సునీతను ఆరా తీశారు. వివిధ గదుల్లో పై కప్పు పెచ్చులు ఊడటాన్ని గమనించి వెంటనే భవనాన్ని ఖాళీ చేసి సురక్షి త భవనం లో కి మారాలని ఆదేశించారు. ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలెపాటి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, తహసిల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి తదితరులున్నారు.

# హుజూర్ నగర్ వార్త

## నకిలీ విత్తనాలు అరికట్టాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 25 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ డివిజన్‌లో నకిలీ విత్తనాలను అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని వ్యవసాయ కార్యాలయంలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారి ఆర్.రవికి వినతిపత్రం అందించి ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని గరిడేపల్లి, నేరేడుచర్ల తదితర ప్రాంతాల్లో నకిలీ విత్తనాలు ఇటీవల పట్టుబడ్డాయని అన్నారు. ప్రతి ఏడాది నకిలీ విత్తనాల వల్ల రైతులు ఎంతో నష్టపోతున్నారని వాటిని నియంత్రించడంలో అధికారులు వైఫల్యం చెందారన్నారు. లైసెన్స్ లేని ఎరువుల దుకాణాలలో విత్తనాలు అమ్ముతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గత వేసవి సీజన్‌లో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే రూ.500బోనస్ అందించాలన్నారు. వ్యవసాయ అధికారులు హుజూర్‌నగర్ డివిజన్‌లోని అన్ని ఎరువులు, విత్తనాల దుకాణాలను తనిఖీచేసి నకిలీ విత్తనాలు అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌలుదారుల రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,నాయకులు వట్టెపు సైదులు,పోననబోయిన హుస్సేన్,శీలం శ్రీను,వేపాకుల మురళి,పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, పాశం వెంకటనారాయణ,ఉప్పల వెంకటేశ్వర్లు,వేపాకుల కోటయ్య,వీరస్వామి,వంగ వెంకటి,చింతకాయల మల్లయ్య,ఇందిరాల నర్సయ్య, పశ్య సత్యనారాయణరెడ్డి,అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మొహర్రం పండుగకు మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి ఆహ్వానం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 25 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ పట్టణంలో ఈనెల 26 నుంచి ప్రారంభం కానున్న మొహర్రం పండుగ (పీర్లపండుగ)కు రావాలని బారీనీటిపారుదల, పౌరసరఫరాలశాఖమంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు పీర్లపండుగ ముజావర్ షేక్ సైదా బుధవారం హైదరాబా ద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం పలికారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో హిందు,ముస్లింలు ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకునే పీర్ల పండుగకు ఎంతో చారిత్రక ప్రాశస్త్యం ఉందన్నారు. ప్రతి సంవత్సరం ఉత్సవాలను నిర్వహిస్తున్న ముజావర్ సైదా వారి సోదరులను ఈ సందర్బంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించి ఉత్సవాలకు హాజరవుతానని తెలిపారు. అనంతరం ముజావర్ల బృందం మొహర్రం ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రావల్సిందిగా తెలంగాణ స్టేట్ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని, స్టేట్ వక్ఫ్‌బోర్డు సీఈవో మహ్మద్ అసదుల్లాఖాన్,సూపరింటెండెంట్ జబ్బార్‌లను కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇతర ముజావర్లు మొయిన్, నాగుల్‌మీరా,మీరాపాషా,గౌడ సొసైటి ప్రెసిడెంట్ వల్లపుదాసు కృష్ణగౌడ్‌లు పాల్గొన్నారు.





## మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి

మేళ్లచెరువు జూన్ 25 (ప్రభాతవార్త)



మండలకేంద్రమైన మేళ్లచెరువు సమీపాన గల తండాలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం జరిగిన మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సు,పెయింటింగ్, డ్రాయింగ్ కార్యక్రమాలలో ఎస్ఐ పరమేష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలను నిర్మూలించాలని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించాలని, విద్యా ర్థులు క్రమశిక్షణగా ఉండాలని, శ్రద్ధగా చదువుకోవాలని, ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలన గురించి, విద్యాభివృద్ధి గురించి, హరితహారం, మొక్కల పెంపకం గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమాల్లో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలలో పరిశుభ్రత పాటించాలి



మేళ్లచెరువు జూన్ 25 (ప్రభాతవార్త)

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల 4వ అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఎంపిడిఓ ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్బంగా ఎంపిడిఓ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని, చిన్నారుల ఆరోగ్యాలను సంరక్షించాలని, గర్భిణీలకు, బాలింతలకు, బాలబాలికలకు పోష కాహారాలను సక్రమంగా అందించాలని, పరిశుభ్రత, విద్య, వైద్యం పట్ల శ్రద్ధ చూపాలని కోరారు. తదుపరి స్థానిక నర్సరీలను, గ్రామ పరిశుభ్రత కార్య క్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిఓ మహ్మద్ అబ్దుల్ ఫరీద్,ఉల్లి ప్రియాంక,అంగన్వాడీల టీచర్లు,ఆయాలు, గ్రామపంచాయితీ సిబ్బంది, బాల,బాలికలు, తల్లిదండ్రులు, గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

## జులై 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



హుజూర్ నగర్ టౌన్, జూన్ 25, ప్రభాత వార్త :

దేశవ్యాప్తంగా జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నా రు. బుధవారం కార్మికులతో కలిసి శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ కి సమ్మె వినతిపత్రం ఇచ్చి మాట్లా డుతూ దేశంలో కార్మిక వ్యతిరేక పాలన కొనసాగుతుందని మోడీ కార్మిక వ్యతిరేక విధానాల పైన జులై 9న దేశవ్యాప్తంగా కోట్లాది మంది కార్మికులు రోడ్లెక్కి నిరసన తెలియజేయాలని ఈ సమ్మెలో చిన్న పెద్ద పరిశ్రమలలో కార్మికు లు తాము చేస్తున్న పని బంద్ చేసి నిరసన తెలియజేయాలన్నారు. కార్మికులకు పని భద్రత లేదని, 8 గంటల పని విధానం స్థానంలో 12 గంటల పని విధానం తీసుకురావాలనే కుట్ర జరుగుతుం దన్నారు. కార్మి కుల సమ్మె హక్కు, యూనియన్ ను ఏర్పాటు చేసుకునే హక్కుల ను రద్దు చేసే ప్రయత్నాలు జరు గుతున్నాయి అన్నారు. 9 జరిగే దేశవ్యాప్త సార్వత్రి క సమ్మెలో అధిక సంఖ్యలో కార్మికుల పాల్గొనాలని పిలుపుని చ్చారు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతన 26 వేల రూపాయ లు ఇవ్వాలని అన్నారు. ఈ సమావే శంలో చింతకాయల మల్లయ్య పంగ.ఎంకటి మున్సి పాలిటీ కార్మికులు మెరిగ దుర్గా రావు, కస్తాల సైదులు, అమరా రపు సైదులు కర్నే రాం బాయి, గోపాల్ దాస్ వీరబాబు, మీసాల కుమారి దేవకరణ, రాములు, సోమ పంగు చంద్రకళ, పోనుగు పాటి శ్రీను పాల్గొ న్నారు

## అమావాస్య అన్న వితరణ

నేరేడుచర్ల జూన్ 25 ప్రభాతవార్త

నేరేడుచర్ల లో బుధవారం వాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సుమారు 500 మందికి అన్న వితరణ చేశారు,ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ సభ్యులు కందిబండ శ్రీనివాస రావు,కొత్త లక్ష్మ ణ్. గూండా సత్యనారాయణ. ఊటుకూరు నటరాజ్. పోలిశెట్టి వెంకటేశ్వర్లు. గజవెల్లి నరసింహారావు. ఒరుగంటి గణేష్. కట్టమూరు మధు. రాచకొండ అంజయ్య. కందిబండ నాగేశ్వరరావు. రాచకొండ రవి. పైడిమర్రి వాసు. ఉప్పల పుల్లయ్య. రాచకొండ విజయ్. రాచకొండ శ్రీనివాస్. కంది బండ సైదయ్య. కందిబండ రవి. చెరుకు రాము. నోముల రామారావు వజ్రపు చిన్న వెంకటేశ్వర్లు . మా శెట్టి మోహన్, చిట్టిప్రోలు కామేశ్వరరావు బొడ్డు నాగేశ్వరరావు అనిల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న 100 రోజుల ప్రణాళిక



నేరేడుచర్ల జూన్ 25 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 ప్రణాళిక కార్యక్రమం 24వ రోజు బుధవారం స్థానిక ఐదవ వార్డులో కొనసాగింది, 5వ వార్డులో తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువు తయారీ విధానం డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు ,మురుగు కాల్వలు పూడికలు తీసి, దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చశారు

నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు వీధి వ్యాపారం సిఐజిగ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు,వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా చేసే నీటిని ని క్లోరిన్ టెస్టులు చేశారు,

పురపాలక సంఘం పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ ను పరిశీలించి మరమ్మతుల గురించి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి ఆర్ ఓ జి. శ్రీనివాస రావు, కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘం సభ్యులు వార్డు ప్రజలు పాల్గొన్నారు

## 27న ఎక్సైజ్ వాహనాల వేలం

హుజూర్ నగర్ టౌన్, జూన్ 24, ప్రభాతవార్త

:హుజూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ గ్రామాల్లో తండా ల్లో పలు సారా, బెల్లం రవాణా కేసుల లో పట్టుబడి సీజ్ చేసిన 23 వాహనాల కు జూన్ 27 వ తేదీన ఉదయం 10 గంటల కు హుజూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ లో జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీ ఆర్. లక్ష్మా నాయక్ ఆధ్వర్యం లో వేలం నిర్వహించడం జరుగు తుందని ఎక్సైజ్ జి నాగార్జున రెడ్డి ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు

ఈ వాహనాల వేలం లో పాల్గొనే వారు అదే రోజు ఉదయం 9 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయం లో ముంద స్తుగా ధరావత్ రుసుము చెల్లిం చి వేలంలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

## కూల్ డ్రింక్ షాప్ లో దొంగతనం

నేరేడుచర్ల జూన్ 25 ప్రభాత వార్త



నేరేడు చర్లలో ని జాన్ పహాడ్ రోడ్డులోని మసీదు ఎదురుగా ఉన్న జెపిఎస్ కూల్ డ్రింక్ షాప్ లో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడి లక్ష రూపాయల నగదు అర తులం బంగారం ఉంగరం అపహరించకపోయినట్లు నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్ బుధవారం తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం ఈ కూల్ డ్రింక్ షాప్ యజమాని కందిబండ హరిప్రసాద్ బుధవారం తెల్లవారుజామున 5.30 గంటలకు దుకాణం తెరవగా దుకాణంలో ఉన్న వాటర్ బాటిల్స్ చిందర వందరగా ఉండడం గమనించాడనిదుకాణం వెనక నుండి గోడ దూకి ప్రవేశించి తలుపుకు ఉన్న బేడాన్ని తొలగించి బీరువాను తెరిచి అందులో ఉన్న 30 వేల నగదును, క్యాష్ కౌంటర్ లో ఉన్న 70 వేల రూపాయల నగదును, హరి ప్రసాద్ తండ్రి సైదయ్య అర తులం బంగారం ఉంగరాన్ని దొంగిలించినట్లు తెలిపారు, సూర్యాపేట నుండి క్లూస్ టీమ్ ని పిలిపించి వేలిముద్రల నమూనాలను సేకరించినట్లు, దుకాణ యజమాని కందిబండ హరిప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

# కాంగ్రెస్ ప్రభుత్వ దురాగతానికి 50 ఏళ్ళు

రాజాపేట, జూన్ 25 (ప్రభాతవార్త)

కాంగ్రెస్ ప్రభుత్వ దురాగతానికి ప్రజాస్వామ్య వాదుల అక్రమ అరెస్టులకు ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తయి అదే విధానాలతో కొనసాగుతుందని బిజెవైఎం జిల్లా నాయకులు బూర్గు శేఖర్ రెడ్డి విమర్శించారు. బుధవారం రాజాపేటలో నిరసన తెలిపిన సందర్భంగా మాట్లాడారు.1975 జూన్ 25 ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధానమంత్రి ఇంద్ర గాంధీ ఎమర్జెన్సీ విధించి నేటికి 50 సంవత్సరాలు గడిచిన సందర్భంగా రాజాపేట లో యువ మోర్చా అధ్యక్షులు మార్కశివ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా యువ మోర్చా నాయకుడు బూరుగు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడ్డ ప్రభుత్వాన్ని రద్దుచేసి దేశంలో ఎమర్జెన్సీ విధించడం కారణంగా దేశ ప్రజల సార్వభౌమాధికారాన్ని స్వతంత్ర భారతదేశంలో 21 నెలలు ఈ దేశానికి చీకటి రోజులుగా మిగిలిపోయాయని ఆ రోజున జాతీయ వాదులందర్నీ జైల్లో నిర్బంధించి అనేక



మంది నాయకులను హత్యలకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ తెలుసుకునే విధంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి టౌన్ అధ్యక్షులు సాధన బోయిన శంకర్ కాసోజు సంపత్ వెంకటేష్ సంపత్ రవి దిడ్డి సత్తయ్య మెండు మణికంఠ తదితరులు పాల్గొన్నారు. రఘునాథపురం గ్రామం లో..... భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు మాజీ ప్రధాని నియంత అయినా ఇందిర గాంధీ భారత దేశానికి చేసిన ద్రోహం గురించి దేశానికి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా(రాజ్యాంగంని హత్య చేసి) ఎమర్జెన్సని ప్రకటించి ప్రజల హక్కులను కాలరాస్తూ చీకటి అధ్యాయం సృష్టించి భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ, పౌరుల కనీస హక్కులను కాలరాస్తూ నాటి ప్రధాని ఇందిరా గాంధీ 1975 జూన్ 25 సాయంత్రం దేశంలో ఎమెర్జెన్సీ విధించిందన్నారు. ఈ ఎమెర్జెన్సీ దాదాపు 21 నెలల పాటు కొనసాగి 1977 మార్చి 21 వరకు అమల్లో ఉందని, ఈ కాలంలో ప్రజాస్వామ్యవాదులెందరినో నాటి ప్రభుత్వం జైల్లో పెట్టిందని, ఇది రాజ్యాంగంకి జరిగిన అవమానంగా భావించి ఇట్టి రోజు ను చీకటి దినంగా భావించాలని కోరారు .ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు వికసిత్ భరత్ ఇంచార్జి బింగి శ్రీనివాస్,శక్తికేంద్రం ఇంచార్జ్ బీమనపల్లి రమేష్, మండల జనరల్ సెక్రటరి మెండు భగవాన్ రెడ్డి, బొగ పాండు, కటకం నర్సిములు, గుజ్జ రామచంద్రం, కటకం నగేష్, శ్రీరాముల హరి, బరిగె కృష్ణ, గొరెంకల పాండు,సిస శ్రీవతి, పెండెం బాలకిషన్,చింతకింది వెంకటేష్, చెన్న నర్సిములు,బల్ల బాలరాజు, మంగలపల్లి వెంకటేష్,బొద్దుల విజయ్, ఎంగల్దాస్ ఉమేష్. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజపేటలో అమావాస్య అన్న ప్రసాద వితరణ



రాజాపేట, జూన్ 25 (ప్రభాతవార్త)

రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద బుధవారం అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బెజగం అంజయ్య శకుంతల దంపతుల జ్ఞాపకార్థం వారి మూడవ కుమారుడు బెజగం కృష్ణమూర్తి కోడలు పద్మ కుమారి దంపతులు వారి కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేయగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. సుమారు 500 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అన్నదాతలు బెజగం కృష్ణమూర్తి, పద్మ కుమారి దంపతులను సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో బెజగం రాజేశ్వర్, పుల్లూరు శ్రీనివాసులు, మాశెట్టి శ్రీనివాసులు, బేజిగం శేఖర్, పెద్ది సంతోష్, బుదమ నిశాంత్, బెజగం శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింలు, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం నాగభూషణం, ఇమ్మడి శ్రీనివాసులు, నంగునూరు సత్యనారాయణ, గంగిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ పై అవగాహన సదస్సు



ఆలేరు జూన్ 25 (ప్రభాతవార్త)

ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ పై విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు ఎక్సైజ్ సీఐ దీపిక మాట్లాడుతూ. డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు చెదిరిపోతాయని కౌమార దశ నుండి మద్యం మత్తుకు దూరంగా ఉండి క్రమశిక్షణతో మెలగాలని డ్రగ్స్ పదార్థాలను సేవించినట్లయితే శరీరం బలహీనపడి అవయవాలు పాడైపోయి మానసిక రుక్మతలకు గురి అవుతాయని అన్నారు. సమాజంలో సంపూర్ణ ఆరోగ్యం కలిగి సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పూజారి వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ ఎస్సై విజయ్ సారథి, హెడ్ కానిస్టేబుల్ సెమి కుమార్, కానిస్టేబుళ్లు గంగయ్య, హిమాం విజయలక్ష్మి ్త, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థలం కేటాయించాలని వినతిపత్రం అందజేత



ఆలేరు జూన్ 25 (ప్రభాతవార్త)

ఆలేరు మున్సిపల్ 6 వ వార్డు బహదూర్ పేట లో 71 సర్వే నెంబర్లు లబ్ధిదారులకు 64 మంది లబ్ధిదారులకు రెవెన్యూ అధికారులు పేపర్లో లే ఔట్ చేసి పట్టాలు ఇచ్చారు, కానీ స్థలం కేటాయించాలని కోరుతూ బుధవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో తహసీల్దార్ వి. ఆంజనేయులు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వ రెవెన్యూ అధికారులు మూడు తరాలు మారిన మా తలరాత మారడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హయంలో పట్టాలు ఇచ్చారు ,కానీ గత రెండు సంవత్సరాల క్రితం నూతన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ఇటీవల కంప చెట్లు భారీగా పెరగడంతో లబ్దిదారులు, వెయ్యి రూపాయలు వేసుకొని, పిచ్చి మొక్కలు కంప చెట్లు తొలగించినట్లు తెలిపారు. పేపర్ పై లేఔట్ చేసిన స్థలంలో కబ్జా గురికాకుండా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, రెవెన్యూ మున్సిపల్ అధికారులు, వెంటనే స్పందించి లబ్ధిదారుల సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, పట్టణ సెక్రటరీ జెనరల్ కుండే సంపత్,సింగిల్ విండో డైరెక్టర్ కుళ్ళ సిద్దులు, వార్డు అధ్యక్షులు వస్పరి బాలయ్య, యూత్ అధ్యక్షులు పల్లె మహేష్ గౌడ్,దొంతుల ఎల్లేష్,ఇక్కిరి శ్రీనివాస్,వస్పరి బాలస్వామి, కుళ్ళ శ్రీశైలం, రాయపురం శేఖర్,సంగి నాగరాజు,నితిన్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ గా శ్రీదర్

మోటకొండూర్ జూన్ 25 (ప్రభాతవార్త)



జాతీయ మానవ హక్కుల కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ గా యెల్లంల శ్రీదర్ రెడ్డిని నియమిస్తూ ఆ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బద్దిబడిగ శ్రీనివాస్ రెడ్డి లు ఒక ప్రకటనలో ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల జిల్లా కమిటీ చైర్మన్ గా నియామకం చేసిన యాసీన్, శ్రీనివాస్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా అవినీతి అక్రమాలు జరిగినట్లు తమ దృష్టికి తీసుకువస్తే న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

# యాదగిరి గుట్ట వార్త

## సిపిఐ మండల శాఖ కార్యదర్శికి సన్మానం



రాజాపేట, జూన్ 25 (ప్రభాతవార్త)

రాజాపేట మండలానికి చెందిన సిపిఐ మండల కార్యదర్శిగా చిగుళ్ల లింగంని వరుసగా నాలుగవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోగా బుధవారం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి కన్వీనర్ కన్వీనర్ ఎర్రగోకల జస్వంత్, పట్టణ అధ్యక్షులు బెదిదే వీరేశం. మరలనాగరాజు, తోట సత్యనారాయణ. మాడవత్ శ్రీకాంత్ , ఎమ్మ ఇస్తారు, నీల మల్లేశం, వీళ్ళందరూ పాల్గొన్నారు.


## గోధుమకుంట పాల సంఘం చైర్మన్ గా శీలం ఉపేందర్ రెడ్డి

రాజపేట జూన్ 25 (ప్రభాతవార్త)



రాజపేట మండలం గోధుమగుంట పాల సొసైటీ చైర్మన్ గా బుధవారం శీలం ఉపేందర్ రెడ్డిని ఎన్నుకున్నారు. నూతన డైరెక్టర్లుగా శీలం స్వరూప మధుసూదన్ రెడ్డి లను ఎన్నుకోగా బొందుగుల మాజీ సర్పంచి జూలుకుంట్ల రామ్మోపాల్ రెడ్డి చైర్మన్ డైరెక్టర్లను సత్కరించి అభినందించారు.

## బియ్యం అందజేత



రాజాపేట, జూన్ 25 (ప్రభాతవార్త)

రాజపేట మండల కేంద్రంలో గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన మహమ్మద్ మెహబూబి కుటుంబానికి బుధవారం గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు రామ్ గొల్ల శీను, పెద్దోళ్ల ప్రభాకర్, ఎర్ర బాబు, కోయ బాల్రాజ్, లక్ష్మణ్, పెద్దోళ్ల రవి, జనార్దన్, బాబు, గౌటే ప్రశాంత్, గౌటే కృష్ణ, కాకళ్ళ ఉపేందర్,గౌటే భాస్కర్, గౌటే అరుణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సోమయ్యకు సత్కారం

రాజాపేట, జూన్ 25 (ప్రభాతవార్త)



జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఈసీ మెంబర్ గా నియమితులైన నంగునూరు సోమయ్య( శ్రీ వెంకటేశ్వర మెడికల్ స్టోర్ రాజాపేట ) ను బుధవారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సత్కరించి అభినందించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, పలువురు ఆర్యవైశ్య సంఘ సభ్యులు, సత్కరించి అభినందనలు తెలుపుతూ జిల్లా అసోసియేషన్లో మరిన్ని ఉన్నత పదవులు ఆశించాలని తెలిపారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, తాజా మాజీ ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్, గంగిశెట్టి రాజు, పెద్ది సంతోష్, బెజగం శ్రీనివాసులు, బెజగం కృష్ణమూర్తి, బెజగం చంద్రశేఖర్, నంగునూరు రాజు తదితరులు ఉన్నారు.

# వన మహోత్సవ లక్ష్యాలు సాధించాలి

*సూర్యాపేట, జూన్ 25, ప్రభాతవార్త:*

ఎంజిఎన్ఆర్జిఎస్ నందు వనమహోత్సవం వాటర్ రీఛార్జి స్ట్రక్చర్స్ , ఇతర పారామీటర్స్ పై ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలు, ఈసీలు, టి ఏ ల తో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి బుధవారం కలక్టరెట్ మీటింగ్ హాల్ నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవం నందు ఇచ్చిన లక్ష్యాలను సాధించాలని ప్రభుత్వ కార్యాలయాలలో పెద్ద మొక్కలు నాటాలని అలాగే ఈసారి వనమహోత్సవంలో ఈత తాటి వనాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు .మండలానికి మూడు జిల్లాకు ఒకటి వివిఐపి మొక్కలు నాటేందుకు వీలుగా సిద్ధంగా ఉండాలని తెలిపారు.మండలంలోని ఒక గ్రామపంచాయతీలో సోప్ ఇట్స్ కమ్యూనిటీ సోఫిట్స్ బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్లు రెండు వారాలల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్సైజ్, హార్టికల్చర్, ఫారెస్ట్ ,పంచాయతీరాజ్ శాఖ అధికారులు వారి పరిధిలోని స్థలాలను గుర్తించి మొక్కలు నాటాలని ఆదేశించారు. హార్టికల్చర్ అధికారులు ఆయిల్ ఫార్మ్ మొరింగా ప్లాంటేషన్



మామిడి తోటలు చింతవనాలు నేరేడు వనాలు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారుపంచాయతీ అధికారులు వారి టార్గెట్ల ప్రకారం ఇన్స్పెక్షన్లు పూర్తిచేయాలని కలెక్టర్ తెలిపారు .మండల అధికారులు అందరూ తమ విధుల పట్ల సమయపాలన పాటించాలని నిరక్ష ్యంల్లి చేసిన వారిపై చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు. స్వచ్చసర్వేక్షన్ గ్రామీణ గోడ పత్రికను కలెక్టర్ చెతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ వివి అప్పారావు, డిపిఓ యాదయ్య, డిప్యూటీ సీఈఓ శిరీష, డిఎల్పిఓ నారాయణరెడ్డి, ఎస్ బి ఎం నరేందర్ రెడ్డి. అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్బీఐ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్

*సూర్యాపేట టౌన్, జూన్ 25, ప్రభాతవార్త:*

తలసేమియా బాధితుల కోసం ఎస్బీఐ ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని ఎస్బీఐ సూర్యాపేట రీజినల్ మేనేజర్ బి.అనిల్ కుమార్ అన్నారు.జులై 1న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 70 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో గల ఎస్బీఐ టౌన్ బ్రాంచ్ లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని అన్నారు. గత ఏడు దశాబ్దాలుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తూ చేరువైందని అన్నారు ఎస్బీఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్బీఐ ఉద్యోగుల రీజనల్ సెక్రెటరీ అయితగోని మహేష్,



ఎస్బీఐ ఆఫీసర్స్ రీజనల్ సెక్రెటరీ విజయభాస్కర్, సేవా ఏజీఎస్ సురేందర్, టౌన్ బ్రాంచ్ మేనేజర్ సిహెచ్.ఫణి కుమార్, హెచ్ఆర్ మేనేజర్ విఠల్ బాబు, కిషోర్, క్రాంతి, అనిల్, మెడికల్ ఆఫీసర్ రాజ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 60 రోజుల కార్యాచరణ అమలు చేయాలి



*సూర్యాపేట, జూన్ 25, ప్రభాతవార్త:*

విద్యార్థులకి మెరుగైన విద్య భోదించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. బుధవారంసూర్యాపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, తహసీల్దార్, ఆర్డివో కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జడ్పీ హెచ్ ఎస్ లోని పదవ తరగతి గది లో జరుగుతున్నా గణితం క్లాస్ ని, 9 వ తరగతి లో జరుగుతున్న బేస్ లైన్ టెస్ట్ లను సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. 60 రోజుల కార్యాచరణ ప్రతి పాఠశాలలో అమలు చేసి ఆగస్టు 15 నాటికి జిల్లాలో తెలుగు చదవటం, రాయటం రాని వారు ఉండవద్దు అని తెలిపారు. బుక్ డిపో, కంప్యూటర్ ల్యాబ్ పరిశీలించారు. కంప్యూటర్ లకి టేబుల్స్ లేవని ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వెంటనే ఏర్పాటు చేస్తామని తెలిపారు.తదుపరి వంట చేస్తున్న సిబ్బందిని ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడగగా వంట గది కావాలని తెలపగా వెంటనే ప్రతి పాదనలు పంపాలని సూచించారు.చర్చి కాంపౌండ్ లో గల అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి స్టాక్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ వివరాలు పరిశీలించారు. పాలు, గుడ్లు నాణ్యత పరిశీలించి ప్రతి రోజు పిల్లలకి నాణ్యమైన పోషకాహారం సమయం ప్రకారం అందించాలని సూచించారు.పిల్లలను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.తదుపరి తహసీల్దార్ కార్యాలయం, ఆర్డివో కార్యాలయాలను సందర్శించి సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులు పరిశీలించి భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఆర్డివో వేణుమాధవరావు, తహసీల్దార్ కృష్ణయ్య,జడ్పీ హెచ్ ఎస్ హెడ్ మాస్టర్ పద్మ,ఉపాధ్యాయులు సునీత, విస్వజ్ఞ చారి, అధికారులు, అంగన్వాడీ టీచర్ పద్మ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# సమస్యలు పరిష్కరించాలని ధర్నా

*సూర్యాపేట, జూన్ 25, ప్రభాతవార్త:*

సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్ అనేక రకాల సమస్యలకు నిలయం అయిందని, ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్పటల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి, కలెక్టర్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ హాస్పిటల్ కు వచ్చిన రోగులకు అన్ని రకాల మందులు లభించడం లేదని, చాలా రకాల మందులు బయట మెడికల్ షాప్ లలో కొనుక్కోవాల్సి వస్తుందని, బయటి మెడికల్ షాపులలో ఉన్న రేట్లకు నిరుపేదలు కొనుగోలు చేయలేక అనేక రకాల అవస్థలు పడుతున్నారని ఆమె ఆవేదన చెందారు. అదేవిధంగా స్కానింగ్ చేసుకున్న రోగులను రిపోర్టుల కొరకు రోజుల తరబడి హాస్పిటల్ చుట్టూ తిప్పుతున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఈసీజీ చేసే టెక్నీషియన్ లేకపోవడంతో అక్కడ ఉన్న వార్డ్ బాయ్ లతో ఈసీజీ చేస్తున్నారని, దానితో ఫలితాలు తారుమారుగా వస్తున్నాయని ఆవేదన చెందారు. పరిసరాల పరిశుభ్రత పాటించకపోవడం వలన దోమలు ఈగలు జుబ్బు మంటున్నాయని ఆరోపించారు. మహిళలకు ఇంజక్షన్ చేసే గదిలో ఎలాంటి రక్షణ లేదని అన్నారు. హాస్పటల్లో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అవి ఖాళీగా ఉండటం వలన ఉన్న సిబ్బందిపై అధిక భారం పడటమే కాకుండా, రోగులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కావున ఈ అన్ని రకాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. లేని ఎడల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించినారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్,అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, జిల్లా కమిటీ సభ్యులు అంబటి బిక్షం, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, జిల్లా కోశాధికారి మోటకట్ల జయమ్మ , పావని,లక్ష్మి ్మ, ఐతరాజు పద్మ, కట్టా కల్పన, బీమనపల్లి పద్మ,శ్యామల, నాగేంద్ర, పార్టీ నాయకులు మోహన్,నారాయణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త


# నేడు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం

*త్రిపురారం.ప్రభాతవార్త :*

మండలంలోని కామారెడ్డి గూడెం విద్యుత్ ఉప కేంద్రం పరిధిలోని గ్రామాలకు ఈనెల 26న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాల్లో స్వల్ప అంతరాయం ఏర్పడనున్న ట్లు విద్యుత్ ఏఈ అ డావత్ బాలు తెలిపారు. బుధవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ నిడమనూరు మండలం ఎర్రబెల్లి 132/33కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో నిర్వహణ పనులు చేపడుతున్నందున 132 కె.వి ఎర్రబె ల్లి పరిధిలో గల 33/11 కె.వి కామారెడ్డి గూడెం విద్యుత్ ఉప కేంద్రం పరిధిలోని గ్రామాల వినియోగదారులకు కలుగుతున్న ఈ అసౌకర్యాన్ని గమనించి విద్యుత్ అధికారులు ఉద్యోగులు,సి బ్బందికి సహకరించాలన్నారు.

# నేడు ఎమ్మెల్యే రాక

*.నూతనకల్.. జూన్ 25 ప్రభాతవార్త.*



.మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో ఎంజి ఎన్ఆ ర్ఇజిఎస్ నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి,ఎర్ర పహాడ్ గ్రామంలో నిర్మించిన నూతన అంగన్వాడి కేంద్ర భవన ప్రార ంభోత్సవ కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ నేడు హాజరవుతున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళ కాంగ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,సోషల్ మీడియా కోఆర్డినేటర్లు,ఎన్ ఎస్ యు ఐ అనుబంధ విభాగాల సభ్యులు, అధిక సంఖ్యలో హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

# స్పోర్ట్స్ పాఠశాలల్లో ప్రవేశానికి విద్యార్థుల ఎంపిక

*సూర్యాపేట, జూన్ 25, ప్రభాతవార్త:*



జిల్లా కలెక్టర్ సూర్యాపేట స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట, ఆదిలాబాద్ కరీంనగర్ నందు నాల్గోవ తరగతిలో ప్రవేశం కొరకు 25062025 న ప్రభుత్వ జూనియర్ కళాశాల, సూర్యాపేట నందు ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ ఎంపికకు సూర్యాపేట జిల్లాలోని 34 మంది బాలురు మరియు 16 మంది బాలికలలు మొత్తం 50 మంది బాలబాలికలు హాజరైనారు. ఈ ఎంపిక కార్యక్రమమునకు హాజరైన బాలబాలికలుకు 09 మోటార్ క్వాలిటి టెస్టులు నిర్వహించడం జరిగినది. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి 10 మంది బాలురు మరియు మొదటి 10 మంది బాలికలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో జరిగే ఎంపిక కార్యక్రమమునకు పంపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమములో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి జి. రాంచందర్ రావు, జిల్లా విద్యాధికారి అశోక్, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ అజమ్ బాబా, ఖేలో ఇండియా సెంటర్ కోదాడ కోచ్ నరసింహా రావు, ఎస్ ఎ టి జి హైదరాబాద్ కార్యాలయం నుండి బాక్సింగ్ కోచ్ లోకేష్ రాజ్ వ్యాయామ ఉపాద్యాయలు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో స్పష్టంగా ప్రగతి కనిపించాలి

*భువనగిరి, జూన్ 25 ప్రభాతవార్త:*

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలని, జిల్లాలో పారిశుద్ధం పై శ్రద్ధ చూపాలని ,వన మహోత్సవంలో భాగంగా జిల్లా లో మొక్కలు నాటి లక్ష్యాలను చేరుకోవాలని, వంటి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయాలని ,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులకు సూచించారు..బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో అన్ని మండలాల స్పెషల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు,లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ.. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రోత్సహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో యాదాద్రి భువనగిరి జిల్లాను అగ్రగామి గా ఉంచాలని కోరారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్దిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని,ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇళ్ల



నిర్మాణాలకు నిధుల సమస్య ఎంతమాత్రం లేదని, నిర్మాణాలు చేపడుతున్న లబ్దిదారులకు ఆయా దశలను బట్టి వెంటవెంటనే వారి ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. విత్తనాలు,ఎరువుల కారణంగా ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు. నకిలీ ఎరువులు, నాసిరకం విత్తన విక్రయాలను ఎంతమాత్రం ఉపేక్షి ంచబోమని, రైతులను నష్టపరిచే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.సీజనల్ వ్యాధులైన మలేరియా, డ్డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు ఫాగింగ్ , పెద్ద ఎత్తున ఆయిల్ బాల్స్ అందుబాటులో ఉంచుకొని ఎక్కడైతే నీరు నిల్వ ఉండి దోమలు వ్యాపిస్తాయో అక్కడ ఆయిల్ బాల్స్ ఉపయోగించాలన్నారు. గ్రామాలలో ప్రతి ఫ్రై డే ను డ్రై డే గా తూచా తప్పకుండా పాటించాలన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాలు

*సూర్యాపేట, జూన్ 25, ప్రభాతవార్త:*



మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనే లక్ష ్యంగా జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగినది అని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనకై పౌరులు, యువత కృషి చేయాలనీ ఎస్పీ పిలుపునిచ్చారు. భావితరాలకు మంచి సమాజాన్ని అందించాలన్న సదుద్దేశ్యంతో జూన్ 26 యాంటీ డ్రగ్ డే ను పురస్కరించుకొని, వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించాం ఇందులో భాగంగా బుధవారం జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, వాటి వల్ల కలిగే నష్టాల గురించి జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాల కళాశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. యువత మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే నష్టాలను గుర్తెరగాలని, మత్తులో జీవితాలకు చిత్తవుతాయని గుర్తించాలని అన్నారు.జిల్లాలో ఎవరైన గంజాయి వంటి ఇతర మాదక ద్రవ్యాలను వినియోగించిన అక్రమ రవాణా చేసినా, వినియోగించినట్లు గుర్తించినట్లైతే వెంటనే రాష్ట్ర పోలీస్ యాంటి నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ 1908 సూర్యాపేట జిల్లా కంట్రోల్ రూమ్ 8712686026 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని ఎస్పీ తెలియజేశారు.గురువారం జిల్లా కేంద్రంలో జరిగే అవగాహన ర్యాలీ పౌరులు పాల్గొనాలి అన్నారు. ఈ ర్యాలీ సూర్యాపేట టౌన్ ప్రభుత్వ మెడికల్ కలశాల నుండి ఉ.9 గంటలకు ప్రారంభం అవుతుంది అన్నారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీస్ అధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొని యాంటి డ్రగ్ సోల్జర్ గా నమోదు చేసుకోవాలి అని ఎస్పి తెలిపారు.

# అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 25*

రాష్ట్రంలో ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల్లో విఫలమయ్యింది, ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చఏలకనే స్థానిక ఎన్నికలకు ముందుకు సాగలేకపోతుందని అన్నారు నార్కట్ప్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మేడబోయిన శ్రీనివాస్.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్టంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం చెందినదని అన్నారు. ఈ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే దమ్ము లేదని, ప్రభుత్వ పథకాలు కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే కేటాయిస్థున్నారని ఆరోపించారు. కేంద్రప్రభుత్వం ఇళ్ళు లేని నిరుపేదల కోసం తీసుకువచ్చిన ప్రదాన మంత్రి ఆవాస్ యోజన పథకాన్ని పేరు మార్చి ఇందిరమ్మ ఇళ్ళు అని ఇస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం గూడు లేని పేదలకోసం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని అర్హులైన వారికి కాకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన పేదలకు న్యాయం జరగడం లేదని, దీనిని భారతీయ జనతా పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని ,ప లేని ఎడల మండల వ్యాప్తంగా ఉన్న అర్హులైన లబ్ధిదారులతో కలసి ఎంపిడిఓ ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎమ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి పజ్జూరి వెంకట్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెం బర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, మాజీ మం డల పార్టీ అధ్యక్షుడు కొరి వి శంకర్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్, భాజపా మండల ఉపాధ్యక్షులు నోముల నాగంరాజు, చిరుమర్తి వెంకస న,బా వండ్లపల్లి ఉపెందర్,మల్లెబోయిన రామలింగం,ప్రదాన కార్యదర్శులు అక్కెనపల్లి సతయ్య,బిళ్ళకంటి శ్రీకాంత్,కార్యదర్శులు వనం శంకర్, బెక్కంటి గణేష్,గండికోట శ్రీకాంత్ కోషాదికారి తోటకూరి శివ కుమార్ సీనియర్ సిటిజన్ పాల్వాయి భాస్కర్ రావ్ ,పాలకూర రమేష్ పానుగుల శివ,ఉంద్రాతి అంజి,తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఎమర్జెన్సీ పరామర్శ కార్యక్రమం

నల్గొండ టౌన్ జూన్ 25, ప్రమాద వార్త:భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమర్జెన్సీ పరామర్శ కార్యక్రమం నల్గొండ జిల్లా కార్యాలయంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణ గారు మాట్లాడుతూ.. “1975లో విధించిన ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో మరిచిపోలేని చీకటి అధ్యాయంగా నిలిచిందని, కాంగ్రెస్ అప్పట్లో ప్రజాస్వామ్యాన్ని అణిచివేసిందని, నేటికీ అదే ధోరణిలో వ్యవహరిస్తోందని“ వ్యాఖ్యానించారు.అనంతరం చర్లపల్లి 11వ వార్డులో మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణ పట్ల బీజేపీ నిబద్ధతను నేతలు చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో డీకే అరుణ చేతుల మీదుగా పలువురు యువకులు భారతీయ జనతా పార్టీ మరియు బీజేవైఎం లో చేరారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొండేటి శ్రీధర్, బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా యువతకు చరిత్రను గుర్తుచేసి, ప్రజాస్వామ్య పరిరక్షణలో వారి పాత్రను ప్రేరణాత్మకంగా వివరించారు.

## ఎస్ఎఫ్ఐ 18వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 25*



జూన్ 27 నుంచి 30 వరకు కేరళ రాష్ట్రంలో జరిగే ఎస్ఎఫ్ఐ 18వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు ఆ సంఘం నాయకులు.బుధవారం మహాసభలకు సంబంధించిన పోస్టర్లను మహాత్మ గాంధీ యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ ప్రియ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహాత్మా గాంధీ యూనివర్సిటీ కార్యదర్శి రవి మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పట్ల నిరంతరం ఎస్ఎఫ్ఐ పోరాటాలని నిర్వహిస్తుంది అన్నారు. అటువంటి ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలు పోరాటాల గడ్డ అయినా కేరళ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగబోతున్నాయని, ఈ మహాసభల్లో విద్యారంగం గురించి లోతైన చర్చ జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహాత్మా గాంధీ యూనివర్సిటీ నాయకులు సంపత్ అభినయ్ భార్గవి శిరీష రాజేశ్వరి ఉపేందర్ మమత గాయత్రి చైతన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## సమసమాజం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 25*




సమసమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిలుముల బాల్ రెడ్డి అన్నారు.హైదరాబాద్ నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామా రావు కళా వేదికలో ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ అద్దంకి రాజా యోనా ఆధ్వర్యంలో పబ్లిక్ సర్వీస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించిన వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించి ప్రసంగించారు.సమాజం బాగుంటేనే దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని అన్నారు. కార్యక్రమంలో కల్చరల్ అంబాసిడర్ ఆఫ్ నార్త్ అమెరికా ప్రభాశాస్రి,డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ,రొయ్యూరు శేషాసాయి,అంజత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.వేడుకలలో భాగంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 20 మందికి జాతీయ అవార్డులు అందజేశారు.

# భక్తులకు అన్నదానం నిర్వహించిన వాసవి భక్తులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 25*

అమావాస్య సందర్భంగా తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో తమ కోరికలు తీర్చే కొంగుబంగారంగా కొలువైఉన్న స్వామిని దర్శించుకోడానికి అశేషంగా తరలి వచ్చే భక్తులకు యల్లారెడ్డిగూడెం ఆర్చి వద్ద గల శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన్నదాన ట్రస్ట్ అండ్ వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి నెల అమావాసన సందర్భంగా కేవలం వైశ్యులకే కాకుండా ప్రతి భక్తునికి అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు.కార్యక్రమంలో సత్ర నిర్వాహకులు రంగా శేఖర్, మీలా సోమయ్య,కమిటి సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# యువజన కాంగ్రెస్ తోనే పార్టీ బలోపేతం

*భువనగిరి రూరల్ జూన్ 25 ప్రభాతవార్త*

:కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ వెన్నెముక వంటిదని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ ఖలీల జావేద్ అన్నారు. స్థానిక సంకల్ప్ హోటల్లో బుధవారం నిర్వహించిన జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై అనుసరించవలసిన అంశాలపై దిశా నిర్దేశం చేస్తూ ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. యువ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి మాట్లాడుతూ కష్టపడిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలకి గుర్తింపు ఉంటుందని, రానున్న స్థానిక



సంస్థల ఎన్నికల్లో సాధ్యమైనంతవరకు యువతకి ఎక్కువ టికెట్లు ఇచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడం సంజీవరెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జక్కిడి చరణ్ రెడ్డి, ఇంచార్జ దుబ్బాక చంద్రిక, మంగ ప్రవీణ్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు చేగూరి బాలు, భువనగిరి మండల అధ్యక్షులు కనుకుంట్ల కొండల్, నాయకులు లకావత్ సురేష్, బొల్లెపల్లి జానకిరామ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

*భువనగిరి రూరల్ జూన్ 25 ప్రభాతవార్త:*



పాఠశాలలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను బోధించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం వంట చేస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తేనే జ్ఞాపకశక్తి పెరిగి విద్యార్థులు శ్రద్ధతో చదువుతారని అన్నారు. అనంతరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న విధానాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించి విద్యార్థులతో మాట్లాడుతూ ఇప్పటినుండే పరీక్షలకు ఎలా సన్నద్ధం అవ్వాలనే ఒక ప్రణాళిక వేసుకొని రివిజన్ చేసుకుంటూ అర్థం కాకపోతే ఉపాధ్యాయులని అడగాలని సూచించారు. పట్టుదలతో చదవి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు హిత బోధ చేశారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. జీవితంలో ముందుకు పోవడానికి తొలి మెట్టు పదవ తరగతి కాబట్టి ఏకాగ్రతతో చదవుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఇష్టంతో కష్టపడి చదివితే తప్పనిసరిగా మంచి మార్కులతో ఉతీర్ణులవుతారని విద్యార్థులకు సూచించారు. కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆండాలు, సిబ్బంది ఉన్నారు.

# మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*భువనగిరి రూరల్ జూన్ 25 ప్రభాత వార్త*

: తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు వారి సూచనలతో మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు మాదక ద్రవ్య నిషేధము, బాలల సంరక్షణ చట్టాలపై సంస్థ కార్యదర్శి వి. మాధవిలత అవగాహన కనిపించారు. బాల్యం ఒక అమూల్యమైనదని, పాఠాలు నేర్చుకునే వయస్సులో చెడు మార్గాలలో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని , మాదక ద్రవ్యాలు వివిధ రూపాలుగా నేటి సంఘంలో వ్యాపారంలా సాగిపోతు చిన్నారులను, యువత భవిష్యత్తును నిర్వీర్యం చేస్తుందని అన్నారు. తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, సంఘ సేవాకర్తలు, సంబంధిత అధికారులు బాధ్యతతో విద్యార్థుల భవిష్యత్తును మంచి మార్గంలో తీర్చిదిద్దాలని, మేలైన నాగరిక సమాజాన్ని రూపందించాలని, యువత జాగృతతో ఉండాలని, మాదక ద్రవ్య చట్టాలు కఠినంగా ఉన్నాయని, వీటిలో చిక్కుకుంటే శిక్షలు




తప్పవని సూచించారు. పాఠశాలలోని వసతులు, విద్యార్థులకు అందచేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ప్రధానోపాద్యాయులకు తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానసిక వైద్య అధికారి డా. ప్రీతిస్వరూప్, సహాయక న్యాయ సహాయ న్యాయవాది ప్రకాష్ రెడ్డి, పి. హెచ్. సి. వైద్య అధికారి డా. అమరావతి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సి. వెంకటేశ్వర్లు, ఎక్సయిజు సి. ఐ రవిచంద్రా రెడ్డి, ప్రధానోపాధ్యాయు రాలు శారద పిల్లల క్రమశిక్షణకై, వారికి అందించే విద్య అంశాలపై తగు శ్రద్ధ వహిస్తున్నామని తెలిపి, వందన సమర్పణ చేసారు. కార్యక్రమంలో పి. ఎస్. ఐ. నోయల్ రాజ్, పి. ఎల్. వి. కె. యాదయ్య పాల్గొన్నారు.

# వీరమల్ల సోమన్నను పరామర్శించిన గొంగిడి మహేందర్ రెడ్డి

*గుండాల, జూన్ 25 ప్రభాతవార్త*



: గుండాల మండలంలోని వస్తాకొండూర్ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వీరమళ్ల సోమన్న అమ్మమ్మ కమలమ్మ అనారోగ్యంతో బుధవారం మరణించారు... ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి నల్లగొండ మాజీ డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి వస్తాకొండూర్ చేరుకుని కమలమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సోమన్నను ఓదార్చారు.. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ వైస్ చైర్మన్ మహేశ్వరం మహేందర్ రెడ్డి, పిట్టల పూర్ణచందర్, ప్రభాకర్ రెడ్డి, అనంతుల శేఖర్, కొమ్మగళ్ల దయాకర్ తదితరులు ఉన్నారు.

# డ్రగ్ పై విద్యార్థులకు అవగాహన

*తిరుమలగిరి జూన్ 25 ప్రభాతవార్త.*

తిరుమలగిరి ప్రభుత్వ కళాశాల నందు వివిధ పాఠశాలల విద్యార్థులకు యాంటి డ్రగ్ పై పెయింటింగ్, డ్రాయింగ్, స్లోగన్స్ పోటీలు నిర్వహించి అవగాహన కల్పించారు. డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణలో భాగంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల ను ఉద్దేశించి రాబోయే రోజుల్లో సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థుల పాత్ర చాలా కీలకమైనది, విద్యార్థి దశ నుండి మంచి చెడు లపై అవగాహన ఉండాలి. డ్రగ్స్ వినియోగించే వారి జీవితం నాశనం అవుతుందని వారు భవిష్యత్తు కోల్పోతారని చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని కష్టపడి చదవాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామర శ్రీనివాస్ మరియు ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాని ఎమ్మెల్యే పరామర్శ:

*ఆత్మకూరు (ఎం),జూన్ 25 ప్రభాతవార్త:*



మండలంలోని పోసానికుంట గ్రామానికి చెందిన మాజీ మదర్ డైరీ డైరక్టర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సామ సుధాకర్ రెడ్డి విద్యుత్ షాక్ తో ఇటీవల మృతి చెందాడు. కాగా...బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించి విద్యుదాఘాతం ఎలా జరిగిందో అడిగి తెలుసుకొని వారికి మనోధైర్యంను కల్పించారు. అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే సహాయాన్ని కూడా అందే విధంగా చూస్తానని భరోసా కల్పించారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగని మల్లేశం గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, తండా శ్రీశైలం, నాగం లక్ష్మారెడ్డి, ఎద్దు వెంకన్న, కోరే మల్లేష్, అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తా:

## శాగంటి బాల నరసింహ

*బొమ్మలరామారం జూన్ 25 ప్రభాతవార్త :*

టిడిపి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని టిడిపి మండల పార్టీ నూతన అధ్యక్షులు శాగంటి బాల నరసింహ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ టిడిపి పార్టీని తెలంగాణ రాష్ట్రంలో పునర్ వైభవం కోసం ప్రతి టిడిపి కార్యకర్త కష్టపడాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో టిడిపిని బలోపేతం చేస్తామని టిడిపి పార్టీ కార్యకర్తలు అంటే క్రమశిక్షణ తొ ఉంటారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్లో సైకో పాలన పోయి ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం వచ్చిందని గుర్తు చేశారు. పార్టీ సీనియర్ నాయకులు పార్టీ పెద్దలు వారిచ్చిన సూచనలు పాటించి ముందుకు పోతానని అన్నారు. రానున్న స్థానిక ఎలక్షన్లో మండలంలోని 35 గ్రామపంచాయతీలో పోటీ చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుదే బాలరాజ్. కార్యనిర్వాహణ కార్యదర్శి దాసరి బాల్రెడ్డి. సనాల రవీందర్ గుండజు బాల నరసింహ. బైరబోయిన నరసింహ. తదితరులు పాల్గొన్నారు....

# నూతన కార్యవర్గం ఎన్నిక

*ఆత్మకూరు(ఎం), జూన్ 25 ప్రభాతవార్త:*



గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం సభ్యులు నూతన మండల కార్యవర్గంను ఎన్నుకున్నారు. బుధవారం మండల కేంద్రంలోని పీఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం ఆత్మకూరు నూతన మండల కమిటీని నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు, కార్యదర్శిలుగా దయ్యాల నరసింహ, మద్దెపురం రాజు ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఏకగ్రింగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నర్రాముల గణేష్, ప్రధాన కార్యదర్శి దయ్యాల బీరయ్య, ఉపాధ్యక్షులు కోరే యాదగిరి, ఉపాధ్యక్షులు కోసన శ్రీశైలం, గౌరవ సలహాదారులు మజ్జిగ రాంబాబు, సహాయ కార్యదర్శి దుర్గం యాదమల్లు, సహాయక కార్యదర్శి చిన్నం లక్ష్మయ్య, కోశాధికారి కవిడే నరసింహలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# మధు కుటుంబాన్ని పరామర్శించిన స్వర్ణకారుల సభ్యులు.

*తిరుమలగిరి జూన్ 25 ప్రభాతవార్త.*

తిరుమలగిరి స్వర్ణకార సభ్యుడైన మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడైన తంగెళ్ళపల్లి మధు సత్యనారాయణ కుటుంబ సభ్యులను తుంగతుర్తి స్వర్ణకార సంఘం మర్యాదపూర్వకంగా పరామర్శించడం జరిగినది ఇందులో పాల్గొన్నవారు సంఘం అధ్యక్షులు కొల్లోజు సంతోష్ మరియు ఉపాధ్యక్షులు కత్రోజు పాండురంగాచారి మరియు మాజీ అధ్యక్షులు కత్రోజు రామాచారి ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు రామాచారి కోశాధికారి రాజాపేట కిరణ్ మరియు జిల్లా నాయకులు కృష్ణమూర్తి మరియు సంఘ సభ్యులు తంగేళ్లపల్లి కళ్యాణి ధర్మేంద్ర చారి గౌరవ సభ్యులు పూర్ణచారి గ పరామర్శించడం జరిగినది వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో సమన్వయంతో ముందుకు వెళ్లాలి

భువనగిరి, జూన్ 25 ప్రభాతవార్త:



మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జిల్లాలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం మినీ మీటింగ్ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగామహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా లో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను గుర్తించి, వాటి రవాణా, విక్రయాలు, వినియోగం జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్ధాల గురించి ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఎవరు కూడా పెడదోవ పట్టకుండా భావి పౌరుల భవిష్యత్తును కాపాడాలని హితవు పలికారు. ముఖ్యంగా యువత మత్తుపదార్థాల బారిన పడకుండా అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తూ అంకితభావంతో కృషి చేయాలన్నారు. విద్యా సంస్థల్లో మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేసి అవి క్రియాశీలకంగా పని చేసేలా చూడాలన్నారు. రానున్న రోజుల్లో మాదక ద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద స్థానికంగా ఉండే దుకాణాలపై నిఘా ఉంచాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను తెలిపే సందేశాత్మక వీడియోను అన్ని స్కూళ్ళు, కాలేజీలలో ప్రదర్శించాలని, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలను జాగృతం చేయాలన్నారు. గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వలన్నారు. పాఠశాలలలో, కాలేజీ లలో విద్యార్థులచే మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై పై ప్రతిజ్ఞ చేయించాలన్నారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డిసిపీ లక్ష్మీ నారాయణ, రెవిన్యూ డివిజనల్ అధికారికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, అటవీ శాఖ అధికారి పద్మజా, ఎక్సైజ్ సుపరిండెంట్ విష్ణు మూర్తి, జిల్లా సంక్షేమ అధికారి నర్సింగరావు, జిల్లా విద్యా అధికారి సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి సునంద సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

సూర్యాపేట, జూన్ 25, ప్రభాతవార్త:

మాదకద్రవ్యాల వినియోగంపై జిల్లాలో ఉక్కు పాదం మోపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో లోని సమావేశ మందిరంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం (జూన్ 26) సందర్భంగా విద్యార్థినిలకు వ్యాసరచన, స్లోగన్, డ్రాయింగ్, పోస్టర్ మేకింగ్, ముగ్గుల పోటీలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రారంభించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస అవద్దని యువతకి మంచి భవిష్యత్తు ఉందని ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్నట్లు తెలిస్తే 1908 హెల్ప్ లైన్ నెంబర్ కాల్ చేయాలని సూచించారు. జిల్లాలో మాదకద్రవ్యాలను అంతరించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. మెడికల్ కాలేజ్ విద్యార్థినీలు, పాలిటెక్నిక్ విద్యార్థినిలు స్క్రిప్ట్ ద్వారా డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను చూపించారు. నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో చేపట్టిన పలు కార్యక్రమాలను మహిళా , శిశు దివ్యాంగుల వయో వృద్ధుల శాఖ వారు చాయ చిత్ర ప్రదర్శన ద్వారా విద్యార్థులకు వివరించారు. బుధవారంనిర్వహించిన పోటీలలో విజేతలను నిర్ణయించేందుకు జిల్లా ట్రైబల్ అభివృద్ధి అధికారి శంకర్, జిల్లా షెడ్యూల్ కులాల అధికారి దయానంద రాణి, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస నాయక్, జడ్పీ డిప్యూటీ సీఈవో శిరీష, జిల్లా సహకార శాఖ అధికారి పద్మ లచే కమిటీ ఏర్పాటు




చేయడం జరిగిందని అత్యుత్తమ ప్రతిభ చూపెట్టిన విద్యార్థులను నిర్ణయించి జూన్ 26న విజేతలకు బహుమతి అందజేయడం జరుగుతుందని తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం వ్యతిరేక దినోత్సవం (జూన్ 26) సందర్భంగా ఉద్యోగులు, డాక్టర్లు, విద్యార్థులు, పలు రంగాలకు చెందిన వ్యక్తులు మెడికల్ కాలేజీ నుండి సద్దల చెరువు వరకు జరిగే ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొని ప్రజలకి అవగాహన కల్పించాలని సద్దల చెరువు వద్ద జరిగే సమావేశం లో పాల్గొనాలని సూచించారు. ఈ సమావేశం లో ఇంచార్జి డి డబ్ల్యూ ఓ రూప, అధికారులు హుస్సేన్, చంద్రశేఖర్, వినోద్, సంజీవ్, చైతన్య, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వారిలక్ష పుష్పార్చన

## అమావాస్య జాతరకు తరలి వచ్చిన అశేష భక్తజన వాహిని

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 25

తెలంగాణ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అత్యంత మహిమాన్వితమైన అమావాస్య జాతర ప్రత్యేక పూజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి సన్నిధిలో తెల్లవారంరఝామునుండే అభిషేకములం, వ్రాజార్చనలు నిర్వహించారు. స్వామి వారి సన్నిధిలో అవ వావాస్య సం దం ఫంగా నిద్రచేసి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తే మానసిక శారీరిక రుగ్మతలు వీడుతాయనే భక్తుల నమ్మిక, అందుకే వివిధ ప్రాంతాల నుండి భక్తులు అత్యధిక





సంఖ్యలో ఇక్కడికి చేరుకుంటారు. ప్రతి నెలా భక్తుల సంఖ్య పెరుగుతూనే ఉంది. స్వామి వారి మండపం మొదలు అమ్మవారి గుడి వరకు కూడా భక్తులతో కిటకిటలాడుతూ భక్తజన సందోహంగా ప్రాంతమంతా ఉన్నది. సాయంకాలం స్వామి ఆరి మహామండపంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి నవీన్, ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, అర్చక బృందం ఆధ్వర్యంలో స్వామి వారి అక్షపుష్పార్చన నిర్వహించారు. భక్తులు భక్తి పారవశ్యంతో శివ పంచాక్షరీ నామస్మరణ, భజనలతో ఆలయ ప్రాంతమంతా ఆధ్యాత్మికతతో నిండిపోయింది. కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఆర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 25

నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా గాని ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని, రైతు రుణమాఫీ అందరికీ అమలు కాలేక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ విషయంలో గ్రామ సభలో తీర్మానం చేయకుండా ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని కాంగ్రెస్ కార్యకర్తలకే ఇస్తున్నారని, అవకతవకలు జరగకుండా చూసుకోని నిజంగా ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఇవ్వాలని అన్నారు. ఈనెల 27,28 నకిరేకల్ నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్నామని ఈ క్లాసులకు నియోజకవర్గ వ్యాప్తంగా 250 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. క్లాసులు బోధించడానికి రాష్ట్ర కేంద్ర నాయకులు హాజరవుతారని కావున శాఖ సభ్యులు, శాఖ కార్యదర్శులు పార్టీ, మండల కమిటీ సభ్యులు, మండల కార్యదర్శిలు, ప్రజాసంఘాల బాధ్యులు ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు మండల కమిటీ సభ్యులు దండు రవి, ఆమనగంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

# చల్లూరు కుంట నుండి అక్రమంగా నల్ల మట్టి రవాణా

రాజాపేట జూన్ 25 ప్రభాతవార్త



రాజపేట మండలం చెల్లూరు రెవెన్యూ పరిధిలోని కుంట నుండి అక్రమంగా నల్లమట్టి రవాణా చేస్తున్నారని పోలీసులు మైనింగ్ అధికారులకు, కలెక్టర్ కు నివేదికలు బుధవారం పంపారు. 23 టిప్పర్లు, ట్రాక్టర్లు సంఘటన స్థలంలో ఉన్నాయి. దళిత రైతులకు చెందిన పట్టా భూములలో నుండి అనుమతి లేకుండా మట్టి రవాణా మూడు రోజుల నుండి చేస్తున్నట్లు 100కు డయల్ చేయడంతో ఈ విషయం బయటపడింది.

# బస్సుల కోసం కేర్చిపల్లి గ్రామస్తుల ధర్నా

భువనగిరి, జూన్ 25 ప్రభాతవార్త

వలిగొండ మండలం కేర్చిపల్లి గ్రామస్తులు బుధవారం యాదగిరిగుట్టలోని డిపో మేనేజర్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. మహిళలు, వృద్ధులు, యువకులు, ఉద్యోగులు, నాయకులు, విద్యా ర్థులు, రైతులు అన్నివర్గాలకు చెందినవారుఈనిరసన కార్యక్రమంలో కార్యాలయం ఎదుట బైఠాయించి ఆర్టీసీ డిపో మేనేజర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సంవత్సర కాలం నుండి బస్సులు పంపిస్తానని హామీ ఇచ్చి పంపడం లేదని దీంతో ప్రయాణీకులు, ప్రజలు అనేక అవస్థలు పడుతు న్నారని విమర్శించారు. గ్రామ మాజీ సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు మాట్లాడుతూ ఇటీవల డిపో మేనేజర్ కు ఫోన్ చేయగా బస్సును పంపిస్తున్నట్లు తెలపడంతో స్వాగత ఏర్పాట్లు చేయగా బస్సును పంపించకుండా అవమానపరిచినట్లు చెప్పారు. ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్సు సౌకర్యం లేక ఎంతో నష్టపోతున్నారని ఆమె వివరించారు. తీర్చి పల్లి గ్రామస్తులను ఆర్టీసీ వారు మనుషులుగా గుర్తించడం లేదని ఆగ్రహించారు. దీంతో ఆసుపత్రులకు వెళ్లేవారు ఉద్యోగస్తులు విద్యార్థులు వ్యాపారస్తులు రైతులు మహిళలు అవస్థలు పడుతున్నట్లు చెప్పారు. అమావాస్య పేరుతో తాత్సారం చేస్తూ డిపో మేనేజర్ అవమాన పరుస్తున్నట్లు ఆమె తెలిపారు.